## <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.25-03-2025 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 17-03-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/425- ది.29-11-2024 శుక్రవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/426- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/427- విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుతం ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ 2010 సంవత్సరంలో స్థాపించబడినది. అప్పటి నుండి, కమాండ్ కంట్రోల్ సెంటర్ సమీక్ష సమావేశాలు, ప్రభుత్వ వీడియో కాన్ఫరెన్స్‌లు, వివిధ కార్యకలాపాల కొరకు మరియు ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్, రెవెన్యూ విభాగాల్లో పర్యవేక్షణ కోసం ఉపయోగించబడుతోంది.

ప్రస్తుతం ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఇదివరకే ఏర్పాటు చేసిన ఆడియో సిస్టమ్ విజువల్ స్క్రీన్‌లు సరిగ్గా పని చేయడం లేదని అంతేకాకుండా, విజువల్ సిస్టమ్ యొక్క ప్రస్తుత వెర్షన్ పాతది కావడం వలన కొత్త వెర్షన్ క్రింద అన్ని ప్రోగ్రామ్‌లను స్వీకరించడం కష్టంగా ఉన్నది. దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కొత్త అప్‌డేటెడ్ వెర్షన్‌లతో ఆడియో-విజువల్ సిస్టమ్‌ను సెటప్ చేయాలని సూచించారు.

దీనిపై, ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారము ఆడియో-విజువల్ సిస్టమ్స్‌లోని ప్రసిద్ధి పొందిన ఏజెన్సీల నుండి వివరణాత్మక స్పెసిఫికేషన్‌లు మరియు ధరలతో కొటేషన్లు పొందబడతాయి. వివరాలు క్రింది విధముగా ఉన్నవి:

| క్రమ సంఖ్య | పని వివరము | M/s. Sanbay Networks Pvt., Ltd., Vijayawada వారి కొటేషన్ | M/s. Avit Projects & Services, Hyderabad వారి కొటేషన్ | M/s. Goconnect Networks, Tirupati వారి కొటేషన్ |
|---|---|---|---|---|
| 1 | Supply, fixing, installation and trial run of LED Screens with Audio and Acoustics with all required accessories including GST | 1,98,62,749/- | 2,04,58,631/- | 2,08,55,886/- |

పై పట్టిక ప్రకారము Supply, fixing, installation and trial run of LED Screens with Audio and Acoustics with all required accessories with upgraded versions at Command Control Centre in Vijayawada Municipal Corporation Main Office అను పనికి వచ్చిన మూడు కొటేషన్లలో అతి తక్కువ రేటును కోట్ చేసిన M/s. Sanbay Networks Pvt., Ltd.,

Vijayawada, కొటేషన్ రేటు ఆధారంగా 3rd Party Q.C, NAC, ప్రొవిజన్ మొదలగు అన్ని పన్నులతో కలిపి తయారు చేసిన అంచనా రూ.1,99,20,000/- గా వచ్చిన మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు కౌన్సిల్ ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-119087/2024)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.417, తేది.29-11-2024 నందు వాయిదా వేయడమైనది)***

4/428- విజయవాడ నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (UCD) విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుచున్న (H.R Policy Employees) కమ్యూనిటీ ఆర్గనైజర్లు రాష్ట్ర ప్రభుత్వం వారు హ్యూమన్ రిసోర్స్ పాలసీ (H.R Policy) విధి విధానముల ప్రకారము అమలు చేయవలసినదిగా మరియు వారి జీత భత్యములను సంబంధిత నగరపాలక సంస్థ వారు చెల్లించవలసినదిగా జి.ఓ.యం.యస్. నెం.104 MA&UD Department, dt.07.03.2019 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానము నెం.29, తేది.22-06-2020 ద్వారా సదరు జి.ఓ ను ది.01-04-2018 నుండి అమలు చేయుటకు తీర్మానించి యున్నారు. సదరు జి.ఓ ప్రకారము కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాల పరిమితి ప్రతి 5 సంవత్సరములకు సంతృప్తికరమైన పని విధానమును బట్టి రెన్యువల్ చేయవలసియున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.29, తేది.22-06-2020 ను అనుసరించి కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాల పరిమితి ది.24-12-2024 తో ముగిసినది. కావున 17 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాల పరిమితి ది.25-12-2024 నుండి 24-12-2029 (5 సంవత్సరములు) వరకు ఈ క్రింది విధముగా రెన్యువల్ చేయుటకు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కమ్యూనిటీ ఆర్గనైజర్ల పేరు | కాంట్రాక్టు ముగిసిన తేదీ | ప్రతిపాదిత రెన్యువల్ కాలం | జీత భత్యములు నెలకు రూ. |
|---|---|---|---|---|
| 1 | కె. శ్రీనివాస రావు | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 2 | జి. ప్రసాద్ | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 3 | జె. సునీత | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 4 | కె. బాబు | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 5 | కె. స్వరూప రాణి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 6 | కె. విజయ భవాని | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 7 | కె. విద్యా సాగర్ | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 8 | యం. కొండబాబు | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 9 | పి. నాగ లక్ష్మి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 10 | ఆర్.డి.వి. కిషోర్ | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 11 | ఆర్. లోకేశ్వరరావు | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 12 | బి. స్వాతి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 13 | డి. జ్యోతి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 31,425 |
| 14 | బి. సుబ్రహ్మణ్యం | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 30,510 |
| 15 | బి. నాగరమ్య | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 30,286 |
| 16 | సిహెచ్. నాగమణి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 29,541 |
| 17 | వి. కిరణ్మయి | 24-12-2024 | 25-12-2024 to 24-12-2029 | 28,680 |

పై తెలిపిన 17 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాల పరిమితి 5 సంవత్సరములకు రెన్యువల్ చేయుటకు సంవత్సరమునకు ఒక్కొక్కరికి నెలకు జీతభత్యములు రూ.31,425/- చొప్పున మొత్తము 64,10,700/- (17 COs x 12 months x 31,425) 5 సంవత్సరములకు రూ.3,20,53,500/-(రూ. 64,10,700 x 5సంII)

పై తెలిపిన 17 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాల పరిమితి ది.25-12-2024 నుండి 24-12-2029 (5 సంవత్సరములు) రెన్యువల్ చేయుటకు మరియు సంవత్సరమునకు వారి జీతభత్యముల నిమిత్తము రూ.64,10,700/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచిన చదవడమైనది.
(Rc-U2-137147/2009)

5/429- సర్కిల్-3 పరిధి లోని ఏ.ఇ-12 వాటర్ సప్లయ్ సెక్షన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్కర్ గా పని చేసిన (లేటు) పేదల ఏసు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ది.03.11.2024వ తేదీన కామెర్ల వ్యాధితో మరణించి ఉన్నారు. సదరు ఔట్సోర్సింగ్ ఉద్యోగినకు భార్య, ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. (లేటు) పేదల ఏసు భార్య అయిన శ్రీమతి పేదల మల్లేశ్వరినకు జి.ఓ. నెంబర్ (ఎమ్.ఎస్)–25, తేదీ.18.02.2019 ప్రకారం రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించవలసినదిగా అర్జీలో కోరియున్నారు. లేటు పేదల ఏసు డెత్ సర్టిఫికేట్, ఫ్యామిలీ మెంబర్ల సర్టిఫికేట్స్, ఆధార్ కార్డ్ నకలు మరియు గవర్నమెంట్ జి.ఓ. జతపరచి ఉన్నారు.

కావున గవర్నమెంట్ ఆర్డర్ ఎమ్.ఎస్–25, తేదీ.18.02.2019 ప్రకారం పేదల మల్లేశ్వరికి రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా యిచ్చుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు తయారు చేసిన ప్రియాంబులును సమర్పించడమైనది.
(Rc.E4-120470/2024)

6/430- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని AE-1 (వాటర్ సప్లయి) విభాగములో మర్రి ప్రవీణ్ అను ఆప్కాస్ ఉద్యోగి వాల్వ్ ఆపరేటర్ గా పని చేయుచూ ది.27/11/2022 వ తేదీన అనారోగ్యము వలన డా. రమేష్ హాస్పిటల్ నందు మరణించినందున గవర్నమెంట్ ఆర్డర్ (ఎమ్.ఎస్.) – 26, తేది.19/02/2019 ప్రకారం భార్య అయిన మర్రి మేరి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియా చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-121246/2024)

7/431- హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-98 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.10, తేది: 27-04-2023 ద్వారా ఈ క్రింద పేర్కొనిన 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడమైనది.

1) ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ
2) నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీ
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ
5) పారిశుధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ
6) క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
8) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ
9) రోడ్లు, డ్రైన్లు, వంతెనలు భవన నిర్మాణముల ప్రత్యేక కమిటీ
10) లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ

HMC చట్టములో నిర్దేశించిన సెక్షన్-98 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలను అందులోని సభ్యులను తేది: 11-01-2024 మరియు 12-01-2024 న ఒకరిని ఛైర్మన్ గాను, మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్ గాను ఎన్నుకొనుట జరిగినది. దరిమిలా అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు ది.10-01-2025 వరకు కొనసాగినవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే నిర్దేశించబడినవి. కనుక, క్రొత్తగా మరలా స్పెషల్ కమిటీలు ఏర్పాటు చేయవలసియున్నది. ప్రస్తుత 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది: 12-01-2025 తో ముగిసియున్నది. కావున, పైన తెలిపిన ప్రత్యేక కమిటీలను పునరుద్ధరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుతున్న ఆఫీస్ వారి ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.M1-101810/2022)

8/432- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 6 శానిటరీ సూపర్ వైజరు పోస్టులు మంజూరు కాబడి యున్నవి. RPS-2022 ప్రకారము శానిటరీ సూపర్ వైజరు Scale of Pay 37640-115500. శ్రీ కె.ఆర్. నవ కిషోర్, శానిటరీ సూపర్ వైజరు వారు ది.31-10-2024న పదవీవిరమణ పొందినందున ఒక శానిటరీ సూపర్ వైజరు పోస్టు ఖాళీ ఏర్పడినది మరియు ది.31-05-2025న శ్రీ ఆర్. ఓబేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజరు పదవీవిరమణ అవుతున్నందున మరియొక పోస్టు ఖాళీ ఏర్పడును.

గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.780, ది.20-11-2008 ప్రకారం శానిటరీ సూపర్ వైజర్ పోస్టును అర్హులయిన శానిటరీ ఇన్స్పెక్టర్స్ నుండి పదోన్నతిపై భర్తీ చేయవలసివున్నది. సదరు గవర్నమెంట్ వారి ఉత్తర్వులను ప్రకారము శానిటరీ సూపర్ వైజరు పోస్ట్ కు కావలసిన విద్యార్హతలు

1) రికగ్నైజ్డ్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండవలెను.
2) శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రయినింగ్ కోర్స్ సర్టిఫికేట్ కలిగి ఉండవలెను.
3) శానిటరీ ఇన్స్పెక్టర్ గా రెండు సంవత్సరములు సర్వీసు పూర్తిఅయి ఉండవలెను.

మరియు పదోన్నతులలో గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.5, ది.14-12-2003 ప్రకారము (ROR) Rule of Reservation SC@15%, ST@ 6% and PHC @ 4% పాటించవలసివున్నది.

కావున శానిటరీ సూపర్ వైజరు పోస్టులు భర్తీ చేయుటకుగాను 15 మంది తో కూడిన శానిటరీ ఇన్స్పెక్టర్ల సీనియారిటీ జాబితా ఈ దిగువ చూపడమైనది.

| Sl. No. | Name of the Employee | C.No. | Designation | D.O.B | Date of Entry into Service | Date from which working in the present post | Caste | Qualification | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Penumala Venu Gopala Rao | 0385 | Sanitary Inspector | 02-01-1964 | 02-08-1984 | 01-04-1993 | SC Hindu Mala | Intermediate, Underwent Sanitary Inspector Training Course | Not Eligible |
| 2 | Daliparthi Venkata Surya Narayana Rao | 4907 | Sanitary Inspector | 01-08-1970 | 30-04-1993 | 18-07-2000 | OC Brahmin | Degree B.Sc, M.Sc (Chemistry), Underwent Sanitary Inspector Training Course Training in Food Inspector and Sampling work | Eligible |
| 3 | Shaik Rambabu | 4905 | Sanitary Inspector | 10-09-1966 | 28-04-1993 | 18-07-2000 | BC-B Dudekula | Intermediate, Underwent Sanitary Inspector Training Course | Not Eligible |
| 4 | Suraneni Venkata Satya Sreedhar | 4904 | Sanitary Inspector | 13-06-1970 | 28-04-1993 | 18-07-2000 | OC Velama | Degree B.Sc, Underwent MPHW Training Course | Eligible |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | Bhuvanagiri Amaralinga Prasad | 4906 | Sanitary Inspector | 17-05-1968 | 28-04-1993 | 18-07-2000 | OC Brahmin | Degree B.Sc, Underwent MPHW Training Course | Eligible |
| 6 | Goli Sri Krishna Devarayalu | 4900 | Sanitary Inspector | 22-07-1967 | 27-04-1993 | 18-07-2000 | BC -B Padmasali | Degree, B.Sc, M.Sc (Organic Chemistry), Underwent MPHW Training Course | Eligible |
| 7 | Thalla Jayaraju | 4899 | Sanitary Inspector | 15-01-1964 | 27-04-1993 | 18-07-2000 | BC-C Christian Mala | Degree B.Sc, Underwent Sanitary Inspector Training Course, Underwent training in Food Inspection and Sampling work | Eligible |
| 8 | Arla Venkateswara Rao | 4918 | Sanitary Inspector | 15-06-1968 | 14-05-1993 | 25-04-2001 | BC-D Yadav | Degree B.Sc, Underwent MPHW Training Course | Eligible |
| 9 | Manda Subhas Chandra Bose | 4920 | Sanitary Inspector | 21-07-1971 | 10-06-1993 | 20-09-2001 | OC Kapu | Degree B.Sc, M.Sc (Chemistry) Underwent Sanitary Inspector Training Course, Underwent training in Food Inspection and Sampling work | Eligible |
| 10 | Balla Venkata Surendranadh | 4919 | Sanitary Inspector | 05-10-1966 | 09-06-1993 | 01-06-2002 | BC-B Devanga | Degree B.Sc, Underwent Sanitary Inspector Training Course, | Eligible |
| 11 | Tirumareddy Brahmaiah | 3755 | Sanitary Inspector | 01-07-1963 | 10-06-1988 | 08-07-2004 | OC Reddy | SSC, Underwent training in Diploma in Sanitary Inspector Training Course | Not Eligible |
| 12 | Bhimala Krishna Rao | 5300 | Sanitary Inspector | 01-06-1966 | 05-11-1996 | 08-07-2004 | SC Hindu Mala | Intermediate, Bi.P.C, Underwent training in MPHW Course. | Not Eligible |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 13 | Nimmathota Balaji Srinivasa Murthy | 5210 | Sanitary Inspector | 02-04-1977 | 15-03-1996 | 28-07-2009 | SC Hindu Mala | Degree, B.Sc, Diploma in Public Health & Sanitation Technology | Eligible |
| 14 | Nimmathota Venkata Ramana | 3698 | Sanitary Inspector | 05-08-1964 | 24-12-1987 | 20-08-2011 | SC Hindu Mala | Degree B.Sc, Diploma in Public Health & Sanitation Technology | Eligible |
| 15 | Rampalli Rama Krishna Prasad | 5169 | Sanitary Inspector | 25-06-1970 | 28-08-1995 | 12-04-2013 | OC Brah min | Degree B.Com, Diploma in Public Health & Sanitation Technology | Eligible |

కావున ప్రస్తుతము ఖాళీగా ఉన్న ఒక శానిటరీ సూపర్ వైజరు పోస్టు ను మరియు 2024-25 ప్యానల్ సంవత్సరము లో ఏర్పడబోవు ఖాళీ శానిటరీ సూపర్ వైజరు పోస్టులను (ROR) Rule of Reservation అనుసరించి Roaster Point ఆధారముగా భర్తీ చేయుటకుగాను పైన చూపబడిన 15 మందితో కూడిన శానిటరీ ఇన్స్పెక్టర్ల ప్యానల్ లిస్టును ఆమోదించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F2-111434/2020)

9/433- క్లీన్ ఆంధ్రప్రదేశ్ (CLAP) మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ -2016 అనుసరించి మరియు కౌన్సిలు వారి తీర్మానము నెం: CR No: MC/2021-2022/294 Dt: 15-07-2021 మరియు CR No: MC/2022-2023/117 Dt: 17-05-2022 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నివాస గృహములు మరియు నివాసేతర గృహముల వద్దనుండి యూసర్ ఛార్జీలను Slum area @ Rs 30/- per month and Non-Slum area @ Rs 120/- per month చొప్పున యూసర్ ఛార్జీలను 07/2021 నుండి ప్రజలవద్ద నుండి వసూలు చేయడంజరిగినది. వసూలు చేసిన మొత్తమును ఎప్పటికప్పుడు CDMA USER Charge Pool A/c నకు బదిలీ కాబడుచున్నది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (CLAP) లో భాగముగా Door to Door garbage collection తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త మూడు బుట్టలలో 100% సేకరించు నిమిత్తము CDMA వారు విజయవాడ నగరపాలక సంస్థ కు 228 CNG garbage Collection Auto's కేటాయించినారు. ప్రతినెల సదరు CNG garbage Collection Auto's వేసినటువంటి Trips మరియు తిరిగినటువంటి దూరము బట్టి వారికి CDMA ద్వారా వారి నిర్వహణ లోగల CDMA USER Charge Pool Account నుండి service provider అయిన M/s Swayambhu Transport Pune వారికి O&M charges చెల్లించడం జరుగుచున్నది.

గవర్నమెంట్ వారి ఆదేశముల ప్రకారము మే నెల-2024 నుండి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో యూసర్ చార్జీలను నిలుపుదల చేయడమైనది. కానీ Door to Door garbage collection కోసము ఇంకనూ CNG garbage Collection Auto's ను వాడటం జరుగుతున్నది. సదరు CNG garbage Collection Auto's విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లో తిరిగినందుకుగాను ప్రతినెలా వారికి O&M charges CDMA ద్వారా చెల్లించవలసి యున్నది.

ది.19-09-2024 న గల CDMA వారి లేఖ Roc.No.12057/14/2022/L Sec నందు విజయవాడ నగరపాలక సంస్థ కు 228 CNG garbage Collection Auto's ఇచ్చినందుకుగాను మరియు వాటిని ప్రతి నెల Door to Door garbage collection కు నగరములో వాడుకున్నందుకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారు O&M charges క్రింద Rs.5,57,15,882/- చెల్లించవలెనని తెలియచేస్తూ సదరు మొత్తము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి CDMA USER Charge Pool A/c HDFC Bank నకు బదిలీచేయవలసిందిగా కోరియున్నారు. అట్లా చేయనియెడల O&M charges చెల్లించని కారణముగా Service provider M/s Swayambhu Transport Pune వారు CNG garbage Collection Auto's నిలుపుదల చేసే అవకాశము వున్నదనియు దానివల్ల Door to Door

garbage collection కి తీవ్ర అంతరాయం కలిగి ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని తెలియజేసినారు.

కావున CDMA వారి ఆదేశముల ప్రకారము విజయవాడ నగములోని ప్రజల సౌకర్యార్ధము Door to Door garbage collection కు నిర్వహిస్తున్న CNG garbage Collection Auto's కు అంతరము ఎర్పడకూడదని విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న CNG garbage Collection Auto's నెలవారీ O&M charges నివిత్తము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి మూడు దఫాలుగా మొత్తము Rs 3.00 Crores (Rs 1.00 Cr vide Vr No: SBI 3223/10-2024, Rs.1.00 Cr vide Vr No: SBI 4550/1-2025 and Rs 1.00 Crore vide Vr No: SBI 5282/3-2025) CDMA USER Charge Pool Account HDFC Bank నకు ట్రాన్స్ఫర్ చేయడంజరిగినది. మరియు ది.10-02-2025న గల CDMA వారి లేఖ Roc.No.12057/14/2022/L Sec లో Door to Door garbage collection కు నగరములో CNG garbage Collection Auto's వాడుకున్నందుకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారు O&M charges క్రింద Rs 3,56,82,842/- ఇంకను చెల్లించవలెనని తెలియజేసినందున ప్రస్తుతము మరల Rs 1.00 Crore విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి CDMA USER Charge Pool Account HDFC Bank నకు ట్రాన్స్ఫర్ చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

కావున విజయవాడ నగరము లోని పారిశుధ్య అవసరము దృష్ట్యా CNG garbage Collection Auto's O&M charges క్రింద విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి రూ Rs 4.00 Crores CDMA USER Charge Pool Account HDFC Bank నకు ట్రాన్స్ఫర్ చేసిన విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసిందిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(F9-104181/2020)

10/434- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని G.O.Ms.No.151, dt. 15-06-2016 గల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంటు (UBS) డిపార్టుమెంటు. G.O.Ms.No.137, dt. 31-03-2017 గల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంటు (UBS) డిపార్టుమెంటు. GO లననుసరించి వీధి విక్రయదారుల కమిటీని ఏర్పాటు చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు. సదరు కమిటీ నందు 1 చైర్ పర్సన్ మరియు 18 మంది సభ్యులు మొత్తము 19 మందితో కమిటీని ఏర్పాటు చేయవలసియున్నది. అందుకుగాను 3 స్థానిక దిన పత్రికలలో వీధి విక్రయదారుల కమిటీకి సభ్యులుగా నమోదు చేసుకొనుటకు 30 దినముల లోపు వీధి విక్రయదారులు, NGO (Non Government Organisation) లు మరియు CBO (Community Based Organisation) మెంబర్లు దరఖాస్తులు దాఖలు చేసుకొనవలసినదిగా ప్రచురించిన పిదప దరఖాస్తులు సేకరించుట జరిగినది. అందు మొత్తము వీధి విక్రయదారుల నుండి 7 మంది మాత్రమే దరఖాస్తులు చేయడము జరిగినది. NGO నుండి 1 మరియు CBO నుండి 1 మాత్రమే దరఖాస్తు చేయడమైనది. ఈ విధముగా వీధి విక్రయదారుల కమిటీకి సభ్యులలో 1) శాశ్వత సభ్యులు 8 మంది 2) వివిధ రకముల వ్యాపారములు చేయుచున్న వీధి విక్రయదారులు 7 మంది 3) NGO లు నుండి ఒకరిని మరియు CBO మెంబర్ల నుండి ఒకరిని ఎంపిక చేయుట జరిగినది.

గౌరవ కమీషనర్ గారి ఆదేశాల మేరకు గౌరవ మేయర్ మేడమ్ వారి ఆధ్వర్యంలో 64 వార్డు మెంబర్ లకు సంబంధించిన స్లిప్పులు ద్వారా లాటరీ తీసి ఇద్దరు కార్పొరేటర్ లను ఎంపిక చేయడము జరిగినది.

వారి యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| Sl.No. | Title | Status | Name of the Officer | Number | Permanent / Rotation |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Municipal Commissioner | Chairman | Sri Dhyanachandra H M, I.A.S. – 70274 44666 | 1 | Permanent |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | Medical Officer | Member | Sri K Suresh Babu<br>CMOH i/c – 99496 21993 | 1 | Permanent |
| 3 | Planning Officer | Member | Sri G V G S V Prasad<br>Chief City Planner - 98665 14209 | 1 | Permanent |
| 4 | Town Project Officer/ Town Mission Coordinator | Convenor | Sri P Venkata Narayana<br>Project Officer (UCD)<br>98665 14153 | 1 | Permanent |
| 5 | Police Officer (Traffic) | Member | Sri M Krishna Murthy<br>D.C.P (Traffic) - 94406 27064 | 1 | Permanent |
| 6 | Banker | Member | Smt. K Priyanka<br>Lead District Officer (UBI)<br>85005 00270 | 1 | Permanent |
| 7 | Advocate | Member | Sri Pilla Ravi, Municipal Standard Counsel<br>98481 10109 | 1 | Permanent |
| 8 | Representative of Insurance Agency | Member | Sri K Siva Nageswara Rao<br>Branch Manager<br>82773 63025 | 1 | Permanent |
| 9 | Street Vendors of different businesses | Member | Sri L V Maruti Rao Chippada – 9393572275 | 1 | Rotation |
| 10 | Street Vendors of different businesses | Member | Sri Vadlamudi Srinivas – 9160134376 | 1 | Rotation |
| 11 | Street Vendors of different businesses | Member | Sri Naga Venkata Balakrishna Yakkali - 9959951214 | 1 | Rotation |
| 12 | Street Vendors of different businesses | Member | Sri Shaik Sabeer<br>9346908833 | 1 | Rotation |
| 13 | Street Vendors of different businesses | Member | Sri Bommisetty Jaganmohan Rao - 7799647130 | 1 | Rotation |
| 14 | Street Vendors of different businesses | Member | Smt. Kankipati Ratnakumari<br>6303886838 | 1 | Rotation |
| 15 | Street Vendors of different businesses | Member | Sri Pilli Nagamalleswari - 9494378537 | 1 | Rotation |
| 16 | Elected members of the local authority | Member | Sri Chintala Sambasiva Rao - 14 Ward Corporator - 9985252233 | 1 | Rotation |
| 17 | Elected members of the local authority | Member | Sri Valluri NDS Murthy – 33 Ward Corporator - 9866085262 | 1 | Rotation |
| 18 | Representative of Non Government Organization | Member | Sri Nagadasu Jaya Raju - 98772472725 | 1 | Rotation |
| 19 | Representative of Community Based Organization | Member | Sri Kadgaraju Meenakshi - 9949244366 | 1 | Rotation |
| **Total** | | | | **19** | |

సదరు కమిటీ నందు ఒక ఛైర్ పర్సన్ మరియు 18 మంది సభ్యులు మొత్తము 19 మందిని నియమించుట జరిగినది.

సదరు వీధి విక్రయదారుల 19 మంది కమిటీ సభ్యుల పేర్లను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc-U4-106728/2014)

11/435- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తం 17 సూపరింటెండెంట్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. సదరు కేడర్ నందు ప్రస్తుతం 16 మంది సూపరింటెండెంటులు పనిచేయుచున్నారు. పదోన్నతి మరియు పదవీ విరమణ కారణముగా ప్రస్తుత 2024-2025 ప్యానల్ సంవత్సరములో నేటికి ఒక ఖాళీ మరియు తదుపరి 5 వెరశి మొత్తం 6 సూపరింటెండెంట్లు పోస్టులు ఖాళీలు ఏర్పడనున్నవి. సదరు పోస్టులను ఫిడరు క్యాటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్లు నుండి ప్రమోషన్ ద్వారా మాత్రమే భర్తీ చేయవలసియున్నది. సదరు సూపరింటెండెంట్ పోస్టులు రూ.44570-127480 (RPS-2022) పే స్కేల్స్ నందు కలవు.

G.O.Ms.No.366 MA of Housing, Municipal Administration and Urban Development Department Dt.17.04.1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో పదోన్నతి పై భర్తీ చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం అవసరమైయున్నది.

17 సూపరింటెండెంట్ పోస్టులకు గాను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ననుసరించి, SC @ 15% ప్రకారము 3 అభ్యర్థులు, ST @ 6% లకు ప్రకారము 1 అభ్యర్థి మరియు PHC @ 4% ప్రకారము 1 అభ్యర్థి ఉన్నట్లయితే అడక్వసి సరిపోవును. ప్రస్తుతం పనిచేయుచున్న 17 మంది సూపరింటెండెంట్ లలో 3 SCలు , 3 STలు పనిచేయుచున్నారు. కనుక SC, ST అడక్వసి సరిపోయినది. PHC క్రింద ఒక అభ్యర్థికి పదోన్నతి కల్పించడమైనది.

ప్రస్తుతం 2024-2025 ప్యానల్ సంవత్సరములో పదవీ విరమణ వలన 3 పోస్టులు మరియు సూపరింటెండెంట్ లకు రాబోవు పదోన్నతుల వలన ఏర్పడబోవు ఖాళీలు 3, వెరశి మొత్తం 6 ఖాళీలు ఏర్పడనున్నవి సదరు పోస్టులను రోస్టర్ పాయింట్ నెం.71 నుండి పూరించవలసియున్నది.

సీనియర్ అసిస్టెంట్లు మరియు సూపరింటెండెంట్ క్యాడరులలో ప్రమోషన్ అమలు చేయుటకు గాను విద్యార్హతల విషయమై ఉద్యోగుల మధ్య వివాదము నెలకొనగా ప్రభుత్వము వారిని వివరణ కోరగా వారు వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) నందు వి.యం.సి వారికీ ప్రత్యేకమైన సర్వీసు రూల్స్ లేనందున జి.హెచ్.యం.సి. రూల్స్ ను వి.యం.సి. వారు అనుసరించవలసినదిగా వివరణ ఇచ్చియున్నారు. సదరు మెమో ననుసరించి కొందరికి పదోన్నతులు కల్పించుట జరిగినది. తదుపరి ప్రభుత్వము వారు మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది:01.10.2021 (2nd Memo) నందు ఏ.పి.స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసు రూల్స్ మరియు ఏ.పి.మినిస్టిరియల్ సర్వీసు రూల్సును జి.ఓ.ఎం.ఎస్. నెం.135 GA(Ser.B) డిపార్టుమెంటు ది.12.05.2014 ననుసరించవలసినదిగా సూచించినారు. సదరు 2 వ ప్రభుత్వ మెమోపై కొంతమంది డిగ్రీ అర్హత కలిగిన ఉద్యోగులు గౌరవ హై కోర్టు నందు WP No.25941/2021 దాఖలు చేయగా, ది.16.12.2021న గౌరవ హై కోర్టు వారు సదరు మెమో అమలు 4 వారాలపాటు నిలుపుదల చేయుచు మధ్యంతర ఉత్తర్వులు జారి చేసి తదుపరి సదరు మధ్యంతర ఉత్తర్వులను తదుపరి ఉత్తర్వులు జారి చేయువరకు పొడిగించినారు. అందుపై ప్రభుత్వము వారిని ది.14.07.2023 తేదిగా గల లేఖ ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయు విషయమై ఉత్తర్వులు కోరడమైనది. అందుపై ప్రభుత్వము వారు మెమో నెం.959389/MA&UD/D/2019, Dt.06.03.2024 నందు గతములో ప్రభుత్వము వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) ననుసరించి గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన వారికి GHMC నిబంధనల ప్రకారము మరియు జి.ఓ.ఎం.ఎస్. నెం.32 MA & UD(M1) డిపార్టుమెంటు, తేది: 23-02-2015 ననుసరించి పదోన్నతులు అమలు చేయుటకు అనుమతిస్తూ, పదోన్నతి పొందు వారి నుండి ప్రస్తుతం హై కోర్టు నందు గల W.P.No.25291/2021, W.P.No.24110/2021 మరియు పై సబ్జెక్టునకు సంబంధించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి అఫిడవిట్/అండర్ టేకింగ్ పొంది అమలు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు ఉత్తర్వుల ప్రకారము సినియారిటి లిస్టు నందు డిగ్రీ పూర్తి చేయని వారు సీనియర్ అసిస్టెంట్ మరియు ఆపై కేడర్ పదోన్నతికి అర్హులు కారు. కనుక ఫైనల్ సీనియారిటీ లిస్టు ప్రకారము ఈ ప్యానల్ సంవత్సరము నందు పదవి విరమణ /పదోన్నతుల కారణముగా ఏర్పడు 6 ఖాళిలందు సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకు గాను దిగువ పేర్కొన్న అర్హత గల అభ్యర్ధుల ప్యానల్ ను ప్రతిపాదించడమైనది.

| Sl. No. | Code No. | Name of the employee | Date of Birth | Date of Appointment in the Service | Date of joining as Sr.Asst. | Caste | Date of retirement 62yrs | Educational Qualification | Whether passed Account Test or not | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 4464 | G.V. Sai | 12-08-1969 | 21-09-1990 | 14-03-2013 | OC | 31-08-2031 | BA | Passed Paper-I & II | **NOT ELIGIBLE**<br><br>Awarded withholding of 2 A.G. Increments with cumulative effect vide Eno.40721, Dt.04-07-2024 |
| 2 | 4564 | Ch.Suryam | 20-09-1964 | 30-12-1991 | 30-08-2014 | OC | 30-09-2026 | B.Com | Not passed | **NOT ELIGIBLE**<br><br>Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. Hence, he is not eligible for getting promotion as Supdt. |
| 3 | 5922 | M.Ramana | 24-06-1975 | 15-04-2002 | 21-04-2017 FN | ST | 30-06-2037 | BA | Passed Paper-I & II | **ELIGIBLE**<br><br>(Got promotion as Sr.Asst. To fulfill adequacy at Roster Point of ST representation) |
| 4 | 4961 | K.Dhanalakshmi | 26-07-1965 | 26-08-1993 | 04-07-2017 AN | OC | 31-07-2027 | BA, | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 5 | 4685 | P.Madhusudana Rao | 28-10-1967 | 05-05-1992 | 07-09-2019 | OC | 31-10-2029 | B.Com | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 6 | 5139 | D.Roseline | 10-08-1973 | 13-06-1995 | 09-09-2019 | BC-C | 31-08-2035 | B.Sc, B.Ed & MA | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 7 | 5160 | V.Izak Lenin | 22-02-1974 | 11-08-1995 | 15-07-2020 | SC | 29-02-2036 | Intermediate | Passed Paper-I & II | **NOT ELIGIBLE**<br><br>Not qualified for promotion as he has not having requisite Educational Qualification |
| 8 | 5180 | M. Madhuri | 25-01-1977 | 06-10-1995 | 09-09-2019 | SC | 31-01-2039 | BA & MA | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 9 | 5184 | V.S. Uma Maheswari | 17-08-1973 | 19-10-1995 | 07-09-2019 | SC | 31-08-2035 | BA, MA & M.Phil | Passed Paper-I & II | **ELIGIBLE**<br>Passed Subordinate Officers Paper-I (8) & II (10) |
| 10 | 5188 | K.Vinay Kumar | 01-06-1975 | 30-11-1995 | 07-09-2019 | BC-C | 31-05-2037 | BA | Passed Paper- I & II | **ELIGIBLE**<br>Passed Subordinate Officers Paper-I (8) & II (10) |
| 11 | 5197 | B.Srinivasa Rao | 20-11-1964 | 25-01-1996 | 16-09-2019 | SC | 30-11-2026 | B.Com | Passed Paper- I only | **NOT ELIGIBLE** |

గవర్నమెంటు మెమో నందు పేర్కొనిన విధముగా జాబితా క్రమసంఖ్య 3,4,5,6,8,9,10 వారికి పదోన్నతులు పొందుటకు అర్హత కల్గియున్నారు. మరియు పై పేర్కొన్న హై కోర్ట్ నందు గల W.P.లు మరియు పై సబ్జెక్టునకు సబందించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి అఫిడవిట్/అండర్ టేకింగ్ పొంది ఆయా

ఖాళీలు ఏర్పడినపుడు పై ప్యానల్ నందు పెర్కొన్నవారిలో క్రమ సంఖ్య 3,4,5,6,8,9 & 10 వారు మాత్రమే అర్హులైనందున వారికి పదోన్నతులు అమలు చేయుటకు గాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి1 - 38970/93 E.No.19611)

12/436- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజర్-1, రెవిన్యూ ఆఫీసర్-1, అకౌంటెంట్-1 మరియు అడిషనల్ అకౌంటెంట్-1 పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి. కాగా ప్రస్తుతము అడిషనల్ అకౌంటెంట్ అయిన శ్రీ బి. శ్రీనివాసరావు అసిస్టెంట్ కమీషనర్ ఇన్ చార్జి గా సర్కిల్- 2 నందు పనిచేయుచున్నారు. మరియు రెవిన్యూ ఆఫీసర్ అయిన శ్రీమతి జి.హెలెన్ అసిస్టెంట్ కమీషనర్ ఇన్ చార్జి గా సర్కిల్- 1 నందు పనిచేయుచున్నారు.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరీ అయిన సూపరింటెండెంట్ క్యాడరు నుండి సీనియారిటీపై పదోన్నతి ఇవ్వవలసియున్నది. సదరు పోస్టులు 44570-127480 (RPS-2022) పే స్కేల్స్ నందు కలవు.
G.O.Ms.No.366 MA of Housing, Municipal Administration and Urban Development Department dt.17.04.1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ క్యాడరు సంఖ్య ప్రతిదానికి 1 గా ఉన్నందున SC, ST అడిక్వసి ప్రశ్న ఉత్పన్నము కాదు.

సీనియర్ అసిస్టెంట్లు మరియు సూపరింటెండెంట్ క్యాడరులలో ప్రమోషన్ అమలు చేయుటకు గాను విద్యార్హతలపై ప్రభుత్వము వారిని వివరణ కోరగా వారు వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) నందు వి.యం.సి. వారికి ప్రత్యేకమైన సర్వీసు రూల్స్ లేనందున జి.హెచ్.యం.సి. రూల్స్ ను వి.యం.సి. వారు అనుసరించవలసినదిగా వివరణ ఇచ్చియున్నారు. సదరు మెమో ననుసరించి కొందరికి పదోన్నతులు కల్పించుట జరిగినది. తదుపరి ప్రభుత్వము వారు మెమో నెం.F.MAU01-MUNA/ 517/ 2019-D/2019, ది.01.10.2021 (2nd Memo) నందు ఏ.పి. స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసు రూల్స్ మరియు ఏ.పి. మినిస్టీరియల్ సర్వీసు రూల్సును జి.ఓ.ఎం.ఎస్. నెం.135 GA (Ser.B) డిపార్టుమెంటు ది.12.05.2014 ననుసరించవలసినదిగా సలహా ఇచ్చినారు. సదరు 2వ ప్రభుత్వ మెమోపై కొంతమంది డిగ్రీ అర్హత కలిగిన ఉద్యోగులు గౌరవ హై కోర్ట్ నందు WP No.25941/2021 దాఖలు చేయగా ది.16.12.2021న కోర్ట్ వారు సదరు మెమో అమలును 4 వారాలపాటు నిలుపుదల చేయుచూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి తదుపరి సదరు మధ్యంతర ఉత్తర్వులను తదుపరి ఉత్తర్వులు జారీ చేయువరకు పొడిగించినారు. అందుపై ప్రభుత్వము వారిని ది.14.07.2023తేదిగా గల లేఖ ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయు విషయమై ఉత్తర్వులు కోరడమైనది. అందుపై ప్రభుత్వము వారు మెమో నెం. Memo No.959389/ MA&UD /D/2019, Dt.06.03.2024 నందు గతములో ప్రభుత్వము వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) ననుసరించి గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన వారికి GHMC నిబంధనల ప్రకారం మరియు జి.ఓ.ఎం.యస్. నెం.32 ననుసరించి పదోన్నతులు అమలు చేయుటకు అనుమతినిస్తూ, పదోన్నతి పొందు వారి నుండి ప్రస్తుతము హై కోర్ట్ నందు గల W.P. No. 25291/2021, W.P. No.24110/2021 మరియు పై సబ్జెక్టునకు సంబందించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి అఫిడవిట్ / అండర్ టేకింగ్ పొంది అమలు చేయవలసినదిగా ఆదేశించియున్నందున ఆ ప్రకారము పదోన్నతులను అమలు చేయుట జరుగుచున్నది.

సదరు ఉత్తర్వుల ప్రకారము సీనియారిటీ లిస్టు నందు డిగ్రీ పూర్తి చేయని వారు సీనియర్ అసిస్టెంట్ మరియు ఆపై కేడర్ పదోన్నతికి అర్హులు కారు.

3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టుల పదోన్నతుల కారణముగా మేనేజర్-1, రెవిన్యూ ఆఫీసర్-1 మరియు అడిషనల్ అకౌంటెంట్ -1 పోస్టులు భవిష్యత్తులో ఖాళీ కాగలవు. ఆయా పోస్టులను ఫీడర్ కేటగిరి అయిన సూపరింటెండెంట్ పోస్టుల నుండి భర్తీ చేయవలసియున్నది. కావున, సూపరింటెండెంట్స్ ఫైనల్ సీనియారిటీ లిస్టు ప్రకారము దిగువ విధముగా అభ్యర్థుల ప్యానల్ ను ప్రతిపాదించడమైనది.

| SL. No. | Name of the Superintendents (Sarvasri) | Date of Birth | Date of joining of as Superintendent | Caste | Qualification | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | B.Lakshmi | 15/06/1975 | 31/12/2010 | ST Yerukula | Intermediate | Not eligible |
| 2 | T. Nageswara Rao | 06/04/1974 | 15/07/2020 | ST Yerukula | M.Com Type Higher (E & T) | Eligible |
| 3 | M. John Prasad | 04/08/1967 | 27/04/2021 | SC Harijana Mala | B.Com | Eligible |
| 4 | V. Prabhavathi | 15/05/1965 | 27/04/2021 | OC Kamma | BA | Eligible |

గవర్నమెంట్ మెమో నందు పేర్కొనిన విధముగా పై పేర్కొనిన వారికి పదోన్నతులు ప్రస్తుతము హై కోర్టు నందు గల W.P. No.25291/2021 మరియు W.P. No.24110/2021 లలో మరియు పై సబ్జెక్టునకు సంబందించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి పై ప్యానల్ ఆమోదించుటకు మరియు పై సీరియల్ నెం.2, 3 & 4 సూపరింటెండెంట్ వారలకు Manager / R.O. / Additional Accountant గా ఆయా ఖాళీలు ఏర్పడిన వెంటనే పదోన్నతి ఇచ్చుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-107517/2023 ENO.4773)

13/437- **<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.48, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

అజిత్ సింగ్ నగర్ 59వ డివిజన్ బ్లాక్ నెం.1 నకు తెలుగు బాప్టిస్ట్ చర్చి నుండి యార్డ్ రోడ్డు మొదలు వరకు "విశ్వనాధపల్లి వారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

*(స్థానికుల సంతకములతో కూడిన లెటర్ జతపరచడమైనది).*

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.326, తేది.29-11-2024 నందు స్థానిక కార్పొరేటర్ గారి సూచన మేరకు వాయిదా వేయడమైనది)***

14/438- **<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.56, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

గుణదల హరిజనవాడ డోర్ నెం.52-2-14, డోర్ నెం.52-2-1 నుండి 52-2-25 వరకు డోర్ నెంబర్స్ గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. ఆ కాలనీ వాసులు మరియు పై వీధి డోర్ నెంబర్ల లో నివసించుచూ వారి కోరిక మేరకు ఆ కాలనీకి ఎనలేని సేవ చేసినటువంటి, హరిజనవాడ అభివృద్ధికి కృషి సల్పినటువంటి వ్యక్తి శ్రీ పొనుగుమాటి లక్ష్మయ్య గారి పేరు కాలనీ వాసులు అందరి కోరిక మేరకు పేరుపెట్టి, పొనుగుమాటి లక్ష్మయ్య గారిని గౌరవించవలసినదిగా ప్రతిపాదించుచూ ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

*(స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపర్చడమైనది).*

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.333, తేది.29-11-2024 నందు స్థానిక కార్పొరేటర్ గారి సూచన మేరకు వాయిదా వేయడమైనది)***

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

15/439- విజయవాడ లోని 64 డివిజన్ లలో వున్న పబ్లిక్ టాయిలెట్స్ ను ఎవరైతే కార్పోరేషన్ నుండి కాంట్రాక్టు తీసుకున్నారో వారు కూడా ఆ టాయిలెట్స్ ని శుభ్రంగా వుంచడం లేదు. చాలా చోట్ల పాడై పోయి విపరీతమైన దుర్వాసనలు వస్తున్నాయి. ప్రజలకు రోగాలు ప్రబలేలా వున్నాయి. వాటిపై దృష్టి పెట్టి రోజూ శుభ్రపరిచేలా పాడైపోయిన వాటిని బాగుపరచి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

16/440- విజయవాడ వన్ టౌన్ మరియు భవానీపురం ఏరియా లో షుమారు 8 లక్షల మంది నివాసితులు కలరు. ముఠా కార్మికులు, రిక్షా పుల్లర్స్, ఆటో కార్మికులు, మధ్య తరగతి వారు బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా కలరు. వీరిని దృష్టిలో ఉంచుకొని 43వ డివిజన్ లో 2 ఎకరాలు కార్పోరేషన్ ఖాళీ స్థలము నందు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదనలు :**

17/441- నగరపాలక సంస్థ లోని కొత్త బిల్డింగ్ లో గల టౌన్ ప్లానింగ్ విభాగమునకు ప్రజలు, అధికారులు, కార్పొరేటర్లు రాకపోకలు సాగించుటకు 2 లిఫ్ట్ లను వెంటనే నిర్మించి ఉపయోగం లోకి తీసుకొని రావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/442- తెలుగు బాషా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసినదిగా మరియు అందులో భాగంగా మన నగరపాలక సంస్థ వారు విజయవాడ నందు ఎటువంటి ప్రకటనలు, అడ్వర్టైజుమెంట్స్, హోర్డింగ్స్, షాపులందు పెట్టుచున్న బోర్డులు మొదలగు రకరకాల వాణిజ్య ప్రకటనలు అన్నియు తప్పనిసరిగా ముందుగా తెలుగులో వ్రాయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

19/443- విజయవాడ నగరపాలక సంస్థ రెవెన్యూ ని ఇంకా మెరుగుపరచుటకు సింగ్ నగర్ నందు గల క్రొత్త వాంబే కాలనీలలో గల అన్ని ఇళ్ళకు సత్వరమే రిజిస్ట్రేషన్లు చేసి పన్నులు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. ఈ ప్రతిపాదనను ఆమోదించ-వలసినదిగా కోరుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపరచుచున్నాను.)*

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

20/444- 17వ డివిజన్ లో Good Morning Tea Stall నుండి నేతాజీ బ్రిడ్జికి రాకపోకలు ఇబ్బందిగా ఉన్నందువలన బారికేట్లు తొలగించి singles ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

21/445- 17వ డివిజన్ లో Good Morning Tea Stall నుండి బందర్ రోడ్డు వెళ్ళుటకు National High way వద్ద Under Pass ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ M.L.A గారి ప్రతిపాదన :**

22/446- ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ M.L.A అయినటువంటి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారు విజయవాడ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. తన రాజకీయ పనిలో ఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారు. ఆయన మరణించి దశాబ్దాలు గడిచినా, రంగా వారసత్వం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యమైన అంశంగా కొనసాగుతోంది. ఆయన చేసినటువంటి కృషికి చిహ్నంగా కుందా వారి కంద్రిక–పాయకాపురం సర్కిల్ నకు "శ్రీ వంగవీటి మోహనరంగా సర్కిల్" గా నామకరణం చేయుటకు నేను ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

23/447- దోమలు బాగా పెరిగి స్థానిక 40వ డివిజన్ ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు. కావున దోమల నివారణకు తగు చర్యలు తీసుకుని ప్రజలను రోగాల నుండి కాపాడవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

24/448- 26వ డివిజన్ లో పలు ప్రాంతములలో వీధి దీపాల కొరత వుంది. గంజాయి ముఠాలు పెరిగి కేసులు నమోదు జరుగుతున్నాయి. కావున పరిస్థితిని గమనించి వెంటనే వీధి దీపాలు మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాను.

25/449- 26వ డివిజన్ లో గల చెరుకూరి రామబ్రహ్మం వీధి పాడైపోవటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున చెరుకు రామబ్రహ్మం వీధికి CC రోడ్డు శాంక్షన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

26/450- 26వ డివిజన్ లో గల నార్ల వారి వీధి గుంటలు పడి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున BT layer రెన్యువల్ చేయవలసినదిగా కోరుతున్నాను.

27/451- 26వ డివిజన్ లో గల సర్దార్ పటేల్ రోడ్డు గుంటలు పడి రహదారులకు ఇబ్బందిగా వుంది. కావున సర్దార్ పటేల్ రోడ్డు అల్లూరి సీతారామరాజు రోడ్డు నుండి ఆంధ్రా బ్యాంక్ రోడ్డు వరకు BT రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను.

28/452- 26వ డివిజన్ లో వీరన్న వీధి మరియు మాగంటి వారి వీధిలో వాటర్ పైపు లైను లేని కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున వీరన్న వీధి మరియు మాగంటి వారి వీధిలో వాటర్ పైపు లైను శాంక్షన్ చేయవలసినదిగా కోరుతున్నాను.

**<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

29/453- 10వ వార్డులోని HT line క్రింద గల 80 అడుగుల రోడ్డు నందు బస్సులు, లారీలు ప్రతిరోజూ 50 – 100 వరకు వాహనములు పార్కింగు చేసుకొనుచున్నారు. ఇక్కడ మన కార్పోరేషన్ వారు పార్కింగ్ ఫీజు వసూలు చేసినచో కార్పోరేషన్ కు ఆదాయము వచ్చును కాబట్టి ప్రతిపాదిస్తున్నాను.

30/454- 10వ వార్డు లోని టీచర్స్ కాలనీ, RTC కాలనీ, P&T కాలనీ, పోస్టల్ కాలనీ మొదలగు రోడ్లకు గల సైడ్ డ్రైన్స్ అన్నీ పగిలిపోయి నీరు పారుదల లేకుండా ఎక్కడ నీళ్ళు అక్కడే ఆగిపోయి దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

కాబట్టి సైడ్ డ్రైన్స్ అన్ని కాలనీలలో కూడా లెవెల్స్ సరిచేసి కట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

31/455- 10వ వార్డు నందు శ్రీ షిరిడీ సాయి నగర్ నందు కార్పోరేషన్ వారు కట్టించిన బిల్డింగు నందు చాలా రూములు ఖాళీగా ఉన్నవి. ఇదివరకు ఇది రెంటుకు ఇచ్చినారు కానీ ప్రస్తుతము వారిని ఖాళీ చేయించి Rent పెంచి డిపాజిట్ లు కూడా బాగా పెంచినారు అని అంటున్నారు.

ఈ రూములకు అద్దె నిర్ణయించి వినియోగదారులకు వీలుగా ఇచ్చినట్లు అయితే కార్పోరేషన్ కు ఆదాయము పెరుగుతుంది కాబట్టి ప్రతిపాదిస్తునాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

32/456- ప్రముఖ రాజకీయ నాయకుడు మన ప్రియతమ M.L.A., ప్రజా నాయకుడు అయినటువంటి శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు గారు 2014 నుంచి 2019 సంవత్సరాల కాలంలో M.L.A. గా ఉన్నప్పుడు వాంబే కాలనీ యార్డ్ కి రావాల్సి ఉంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉండేది. కానీ ఆయన చొరవ తీసుకొని ప్రజల యొక్క సౌలభ్యం కొరకు త్వరితగతిన రాక-పోకలు (ట్రాన్స్పోర్టేషన్) జరగటానికి ఆయన పట్టుదల తోటి వాంబే కాలనీ యార్డ్ రోడ్డు నిర్మాణం 2015 లో చేయటం జరిగింది. స్థానిక కార్పొరేటర్ అయినటువంటి నేను మరియు స్థానిక ప్రజల నుంచి వచ్చినటువంటి వినతుల మేరకు, నా తరపున మరియు ప్రజల తరపున నేను ఈ రోడ్డుకి అనగా వాంబే కాలనీ యార్డ్ రోడ్డుకి శ్రీ "బోండా ఉమా మహేశ్వర రావు రోడ్డు" గా పేరు పేరు పెట్టుటకు నేను ప్రతిపాదించుచున్నాను.

*(స్థానికులు సంతకాలు చేసిన లెటర్ ను జతపరచడమైనది)*

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ M.L.A గారి ప్రతిపాదన :**

33/457- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మెరుగైనటువంటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో 2014-19 కాలంలో ముఖ్యమంత్రిగా పని చేసిన మన ప్రియతమ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారి సమక్షంలో, ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా "NTR సుజల స్రవంతి వాటర్ ప్లాంట్" ను విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం లో ప్రారంభించడం జరిగింది. అయితే దీనిని గత ప్రభుత్వం (2019-2024) కొన్ని రాజకీయ కారణాల దురుద్ధేశ్యంతో పక్కన పెట్టడమే కాకుండా దీనిని పగలకొట్టాలి అనే తీర్మానాన్ని C.R.No.MC/2023-2024/546, dt.30-01-2024 కౌన్సిల్ లో ఆమోదించారు. కావున ఈ కౌన్సిల్ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఆ యొక్క వాటర్ ప్లాంట్ ను (విజయవాడ నగరపాలక సంస్థ – 58వ డివిజన్, నున్న నూజివీడు మెయిన్ రోడ్డు లోని పడమర వైపున గల నందమూరి నగర్ కట్టకు ఆనుకుని ఉన్న సుజల వాటర్ ప్లాంట్) ను తిరిగి పునరుద్ధరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

34/458- 33వ డివిజన్ లో ఉన్న Dwacra సంఘములు ఇంకా క్రొత్తవి పెట్టవలసిన ఆవశ్యకత ఉన్నది. చాలా మంది మహిళలు గ్రూపులు Join అవ్వాలనుకున్నా Join అవ్వలేకపోతున్నారు. కావున RP లు, PO UCD ఈ విషయం మీద దృష్టి పెట్టి క్రొత్త గ్రూపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

35/459- 33వ డివిజన్ లో 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న A.S.R Park పూర్తిగా నిరుపయోగంగా మారింది. ఇంతకుముందు Council నందు నేను ప్రతిపాదన పెట్టగా శాంక్షన్ అయ్యింది అని చెప్పారు. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. శాంక్షన్ అయిన పనులు వెంటనే ప్రారంభించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

36/460- 33వ డివిజన్ లో శానిటరీ కార్మికులు తక్కువగా ఉన్నారు. గతంలో కూడా Council నందు ప్రతిపాదన పెట్టగా కార్మికులను ఇస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదు. ఇప్పుడు CNG Vehicles రావడం లేదు. దానివలన ఇంటింటికీ వెళ్ళి చెత్త సేకరించి తరలించడం చాలా కష్టమైపోతున్నది. దయచేసి కొత్త కార్మికులను మరియు Push Carts లను 33వ డివిజన్ కు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

37/461- 33వ డివిజన్ లో 24 x 7 మంచినీరు ఇవ్వడానికి ప్రతి ఇంటికీ కనెక్షన్ ఇవ్వడం జరిగినది. కానీ పనులు సంవత్సరాలు గడిచినా పూర్తి కాకపోవడం వలన పాత నీటి సరఫరా పైపులు కూడా వాడుకలో ఉండటం వలన నీటి సరఫరా కొత్త లైను, పాత లైను రెండూ వాడుకలో ఉండుట వలన నీరు ప్రజలకు సరఫరా సరిపోయినంతగా లేదు. రాబోయేది వేసవి కాలం కావటం వలన నీరు ప్రజలకు సరిగ్గా రాక ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే పైపు లైను పనులు పూర్తి చేసి ప్రజలకు నీరు అందుబాటులోకి తీసుకురావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/462- డివిజన్ లో ఉన్న కుక్కల వలన ప్రజలు మరియు స్కూలుకి వెళ్ళే చిన్న పిల్లలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. దీని గురించి చాలా సార్లు కౌన్సిల్ లో చర్చించిన పిదప Blue Cross సభ్యులను కౌన్సిల్ కి పిలిపించి వారితో మాట్లాడి ఒక పరిష్కారం చేద్దాం అని గత కౌన్సిల్ సమావేశము నందు సభ్యులకు చెప్పడం జరిగింది. కావున ఈ కౌన్సిల్ సమావేశానికి Blue cross సభ్యులతో ఒక మీటింగ్ కార్పోరేటర్లతో ఏర్పాటు చేసి ప్రజలకు ఈ సమస్య తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

39/463- 33వ డివిజన్ లో ఉన్న A.S.Raju పార్కును చుట్టుప్రక్కల ప్రజల ఉపయోగార్థం పూర్తిగా అభివృద్ధి పరచేలా మరియు మొక్కలు పెంచడానికి మరియు వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి పరచడానికి, పిల్లలకు ఆటవస్తువులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ M.L.A గారి ప్రతిపాదన :**

40/464- కొత్త రాజరాజేశ్వరీ పేట, 57వ డివిజన్, విజయవాడ నగరపాలక సంస్థ లోని ప్రభుత్వ అపార్టుమెంట్ల వెనుక భాగంలో ఉన్న ప్రైవేట్ భూములను వ్యక్తిగతముగా స్థలములు కొనుగోలు చేసి, విజయవాడ నగరపాలక సంస్థ వారిచే, గృహములు నిర్మించుకొనుటకు అనుమతులు పొంది ఇల్లు నిర్మించుకుని గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల అభీష్టం మేరకు ఈ ప్రాంతమునకు "మోడ్రన్ కాలనీ" గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.
*(సంతకములు చేసిన కాలనీ వాసుల లేఖ జతపరచడమైనది.)*

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

41/465- నగరంలో చెత్త లోడర్ పాయింట్ల వద్ద పెద్ద డంపర్ బిన్స్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉన్నది. కావున అవసరమైన చోట్ల పెద్ద డంపర్ బిన్స్ ను వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/466- Online Complaint పేరుతో రోడ్డు మార్జిన్ మీద చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఇబ్బంది కలుగ చేయకుండా వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి VMC అధికారులు నిర్దేశించిన స్థలంలో వ్యాపారాలు చేసుకునే విధంగా అధికారులు సహకారించాలని ప్రతిపాదిస్తున్నాను.

43/467- రాబోయే వేసవి కాలమును దృష్టిలో పెట్టుకుని నగరంలోని ప్రజలకు మంచినీటి కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

44/468- పటమట NSM రోడ్డును మాస్టర్ ప్లాను ప్రకారం వెడల్పు చేసి నష్టపోయిన వారికి నష్ట పరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

45/469- 33వ డివిజన్ లో అమృత్ పథకం కోసం లైను త్రవ్వి కొన్ని ఇళ్ళకు కనెక్షన్స్ ఇచ్చారు, కొన్ని ఇళ్ళకు కనెక్షన్స్ ఇవ్వలేదు. దీనివలన మంచినీరు సప్లై వదిలినప్పుడు పాత లైను మరియు కొత్త లైను లోకి వస్తున్నాయి. కొత్త లైను కనెక్షన్స్ ఇవ్వనిచోట Dummy లు బిగించకుండా చిన్న కర్ర ముక్కలు మరియు గుడ్డ ముక్కలు పెట్టడం జరిగింది. దీనివలన ప్రతి వీధిలో వాటర్ లీకేజి ఉంటోంది మరియు మంచినీరు పరిశుభ్రంగా ఉండటం లేదు. ఎరుపు రంగులో వస్తున్నాయి. 2023 మరియు 2024 కౌన్సిల్ నందు కూడా ఈ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. కౌన్సిల్ సాక్షిగా అధికారులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. కానీ పూర్తవలేదు. కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్య పరిష్కరించి వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

46/470- 33వ డివిజన్ లో ఉన్న సైడు కాలువల పైన జంక్షన్ లో హెవీ సిమెంట్ స్లాబ్ లు వెయ్యటం వలన వర్కర్స్ వచ్చినపుడు అవి తీసి కాలువ శుభ్రం చెయ్యలేకపోతున్నారు. అవి తీయాలంటే compulsory Mini JCB కావలసి వస్తున్నది. అందువలన చాలా చోట్ల జంక్షన్స్ వద్ద కాలువలు Block అవుతున్నవి. కావున ప్రతి జంక్షన్ లో ఉన్న సిమెంట్ Blocks మధ్యలో ఇనుప చువ్వలతో తీసుకునే విధంగా ఒక plate పెట్టడం వలన cleaning కి ఇబ్బంది లేకుండా జరుగుతుంది. కావున కాలువల మీద ఉన్న Junctions వద్ద ఐరన్ గ్రిల్ పెట్టమని ప్రతిపాదిస్తున్నాను.

47/471- 33వ డివిజన్ లో ఉన్న శేషగిరిరావు వీధి లో షుమారు 40 సంవత్సరాల క్రిందట UGD మరియు Road పూర్తిగా పాడైపోయినవి. అక్కడ నివసిస్తున్న స్థానిక ప్రజలు నాకు ఒక రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ లెటర్ కూడా ఈ ప్రతిపాదనకు జత చేస్తున్నాను. కావున ప్రజల కోరిక మేరకు వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే శేషగిరిరావు వీధికి UGD లైను మరియు CC Road వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

48/472- 33వ డివిజన్ లో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి స్థానిక కార్పోరేటర్లకు సమాచారం ముందుగా తెలియచేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

49/473- 33వ డివిజన్ లో ఉన్న వీధులకు Door Number లు మరియు వీధి పేరు సూచించే బోర్డులు లేవు. దీనివలన ప్రజలకు ఏ వీధి లోకి వెళ్ళాలి అనేది తెలియటంలేదు. స్థానికంగా ఉన్న ఒక వైద్య సేవా సంస్థ వారు "శర్వాణీ లేబరేటరీ & ఎక్సరే" సంస్థ వారు ప్రతి వీధికి Name Boards వీధి పేరు, డోర్ నెంబరు మరియు ఏరియా పేరు వ్రాసి దాని క్రింద వారి సంస్థ పేరుతో అన్ని రోడ్లకు బోర్డులు పెట్టటానికి ముందుకు వచ్చారు. కావున ప్రజల కోరిక మేరకు అన్ని రోడ్లకు ఆ బోర్డులు పెట్టటానికి ఆ సంస్థకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

50/474- సత్యనారాయణపురం 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న అల్లూరి సీతారామరాజు పార్కు చుట్టుప్రక్కల ప్రజల కొరకు ఆ పార్కు వినియోగం లోకి తీసుకురావలసినదిగా కోరుచున్నారు. అక్కడ గంజాయి బ్యాచ్ మరియు ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దానివలన చుట్టుప్రక్కల ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉన్నది. కావున ఆ పార్కు నందు లైట్లు, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్ మరియు పిల్లలు ఆడుకోవడానికి ఆటవస్తువులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

51/475- విజయవాడ నగరం ఎంతో అభివృద్ధి చెందుతున్న సందర్భముగా విజయవాడ రైల్వే జంక్షన్ లో రోజూ ఎంతోమంది మహిళలు ఒంటరిగా నగరంలోనికి వస్తున్నారు. దీనివలన వారికి ఎక్కడా కూడా మహిళా షెల్టర్ హోమ్స్ లేకపోవడం చాలా భాధాకరం. కావున మహిళలకు విజయవాడ నగరంలో ఒక మహిళా షెల్టర్ హోమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

52/476- 33వ డివిజన్ లో ఉన్న ఖాళీ స్థలములకు యజమానులు పూర్తిగా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోకుండా వదలి వేయుట వలన అక్కడ పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. మరియు చుట్టుప్రక్కల ప్రజలు చెత్త అక్కడ వేయడం వలన చెత్త నిండిపోయి దోమలు, ఈగలు మరియు పురుగులు చేరి చుట్టు ప్రక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి ఆ ప్రాంతాలను శుభ్రం చేసుకోవడానికి మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా పరిష్కార మార్గం చూపేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

53/477- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు D బ్లాక్ కళ్యాణమండపం గౌరవనీయులు సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు 2017 లో MLA నిధులతో నిర్మించడం జరిగింది. కావున వాంబే కాలనీ ప్రజల కోరిక మేరకు సదరు కళ్యాణమండపమునకు గౌ. శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు గారి పేరును పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

54/478- వాంబే కాలనీ 60వ డివిజన్ రైల్వే ట్రాక్ రోడ్డు అనగా G బ్లాక్ నుండి E బ్లాక్ చివరి వరకు డ్రైన్ ఎత్తు పెంచుటకు ప్రతిపాదించుచున్నాను.

55/479- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు B బ్లాక్ చివర మరియు C బ్లాక్ 27 వద్ద BT రోడ్డు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

56/480- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు ఎలిమెంటరీ స్కూల్ వద్ద L & T వారు కట్టిన డ్రైన్స్ ఎత్తుగా ఉండటం వలన నీరు ప్రవహించడం లేదు. మరియు "A బ్లాక్ బిలీవర్స్ చర్చ్" వద్ద డ్రైన్లు ఎత్తుగా ఉండటం వలన నీరు ప్రవహించడం లేదు. కనుక వాటి ఎత్తు తగ్గించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

57/481- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు కొన్ని చోట్ల తూములు ఉన్నవి. వాటిని తొలగించి కల్వర్టులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/482- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు స్కూల్ సెంటర్ వద్ద High Mast Lights ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

59/483- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు ట్యాంక్ రోడ్డు రైల్వే ప్రహరీ గోడ ప్రక్కన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

60/484- వాంబే కాలనీ 60వ డివిజన్ C బ్లాక్ వెనుక గల ఖాళీ స్థలం నందు కమ్యూనిటీ హాలు నిర్మించ వలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

61/485- 33వ డివిజన్ లో పిల్లలు ఆడుకోవడానికి ఎటువంటి ఆట స్థలములు లేవు. అక్కడ 4 స్కూల్స్ ఉన్నవి. G.S.రాజు రోడ్డులో ఉన్న పాత కర్మల భవనం ప్రక్కన ఉపయోగంలో లేని మరియు శిధిలావస్థకు చేరిన ఒక Shed ఉన్నది. ఆ Shed ను కూల్చి అక్కడ ఒక Indoor Shuttle Court నిర్మిస్తే అక్కడ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కావున ప్రజల కోరిక మేరకు అక్కడ Indoor Shuttle Court నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

62/486- విజయవాడ I Town మరియు విద్యాధరాపురం, భవానీపురం ఏరియా లో ముఠా కార్మికులు, రిక్షా పుల్లర్స్, బిల్డింగ్ కార్మికులు, ఆటో కార్మికులు, చిన్న చిన్న చేతి వృత్తుల వారు, Iron Yard కార్మికులు, గుమాస్తాలు ఈ ప్రాంతాలలో ఎక్కువగా నివసిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి I Town, భవానీపురం ఏరియాలో లేకపోవుట వలన II Town ప్రభుత్వ ఆసుపత్రి దూరం అవుట వలన సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి 43వ డివిజన్ లో 2 ఎకరాలు ప్రభుత్వ స్థలం కలదు. మీరు మా యందు దయ ఉంచి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించుటకు 2 ఎకరాలు స్థలం కేటాయించవలసినదిగా కోరుతున్నాను.

**<u>శ్రీ బాలి గోవింద్, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

63/487- 36వ డివిజన్ లో వున్న పాత న్యూ ఇండియా హెూటల్ సెంటర్ అనగా లేపాక్షి మరియు రెడ్ క్రాస్ సంస్థ మధ్య గల రోడ్డు సెంటర్ నందు డివైడర్ భాగమున కీ.శే.వంగవీటి మోహనరంగా విగ్రహమును నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా రంగా గారి అభిమానులు ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చియున్నారు.

అనేక రకాల ఉద్యమములను "రంగా" గారు గాంధీనగర్ సెంటర్ లో ప్రారంభించినారు. కావున సదరు ప్రాంతములో కీ.శే.రంగా గారి విగ్రహం నిర్మించుట భావ్యంగా భావిస్తూ అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

64/488- 36వ డివిజన్ లోని ఊర్వశి సినిమా హాలు ఎదుట వున్న కూరగాయల మార్కెట్ చాలా భాగం పాడైపోయి పడిపోయే స్థితిలో వున్నది.

సదరు స్థలంలో ఎటువంటి అభివృద్ధి లేక వ్యాపారస్థులు నష్టపోవుచున్నారు. కార్పోరేషన్ కు వచ్చే ఆదాయం కూడా పోతున్నది.

వ్యాపారస్థులను సమన్వయపరచి సదరు స్థలంలో వెంటనే క్రొత్తగా మార్కెట్ పునః నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

65/489- విజయవాడ నగర పరిధిలో ప్రతి డివిజన్ నందు బడ్డీకొట్లు, వ్యాపార తోపుడు బండ్లు పద్ధతి లేకుండా నడుస్తున్నాయి. Licence లు వుండటం లేదు. స్థానిక కార్పోరేటర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు Town Planning Building Inspector గార్లతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఒక విధానంలో VMC కి లాభం చేకూరే విధంగా చేయగలరని ప్రతిపాదించడమైనది.

66/490- 34వ డివిజన్ పరిధిలో చెక్క పెట్టెలు ఏరియా లో 500 గజాల స్థలం (కర్మల భవనం క్రింద శంకుస్థాపన చేయబడింది) ఆక్రమణలకు గురి అయినది. దానిని VMC వారు స్వాధీనం చేసుకొని డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే విధంగా ఒక రేకుల షెడ్ కట్టించి ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది.

67/491- 34వ డివిజన్ పరిధిలోని Mango Market పరిధిలో వున్న AC Godowns కి 75% permissions వచ్చాయి. అందుకు సహకరించిన కమీషనరు గారికి ధన్యవాదాలు. అయితే అర్హత లేని వాటిని మూసివేసి ఇప్పటివరకు illegal గా నడిపి VMC కి నష్టం కల్గినందుకు నష్టపరిహారం వసూలు చేసే దిశగా చర్యలు తీసుకోగలరు అని ప్రతిపాదించుచున్నాను.

68/492- 34వ డివిజన్ పరిధి లోని మట్టి రోడ్డును శుభ్రపరచి Food court పెట్టే దిశగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఉద్ధంటి సునీత, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

69/493- షిరిడీ సాయి నగర్ 2nd line నందు గల GBR రెసిడెన్సీ ప్రక్కన గల రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/494- VMC లే-అవుట్ లో రోడ్లు కావలెను. ఇళ్ళు నిర్మించుకొనుటకు ఎటువంటి సదుపాయాలు లేవు. కనుక తగిన సదుపాయాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

71/495- VMC లే-అవుట్ నందు ఎలక్ట్రికల్ పోల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

72/496- ఒకటవ డివిజన్ లోని దీపా నివాస్ ప్రక్కన గల SLV కనెక్టింగ్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/497- ఆదర్శ కాలనీ రోడ్డు నెం.12 మరియు షిరిడీ సాయి నగర్ 2nd line కనెక్టింగ్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>**

74/498- 15వ డివిజన్ లో వున్న రామలింగేశ్వర కట్ట రోడ్డు పై భారీ వాహనములు ఇసుక లోడుతో ప్రయాణించుట వలన రోడ్డు క్రుంగి పోతున్నది.

ఈ అంశముపై ది.28-8-2024న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు నెం.109/231 ప్రతిపాదనలో చర్చించటం జరిగినది. ఈ రోడ్డు క్రింది భాగంలో వాటర్ పైప్ లైన్స్, డ్రైనేజీ పైప్ లైన్స్ కలవు. గత సం.లో షుమారు 4 పర్యాయములు పైప్ లైన్స్ పగిలిపోయి షుమారు '50' లక్షల రూపాయలు ఖర్చు చేయటం జరిగినది. కావున వెంటనే అధికారులు, ట్రాఫిక్ మరియు రవాణా శాఖ వారు హెవీ వెహికల్స్ రానీయకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(17-3-2025న సాక్షి పేపర్ నందు వచ్చినది)

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

75/499- 64వ డివిజన్ కుందా వారి కండ్రిక (విలేజి) గల VMC హెడ్ వాటర్ ట్యాంక్ ఉన్న స్థలమును ప్రహరీ గోడ నిర్మించి గేట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

76/500- 64వ డివిజన్ కుందా వారి కండ్రిక నందు గల 281 సచివాలయ పరిధిలో గల VMC వారి స్థలం షుమారుగా ఒక ఎకరం ఖాళీ స్థలం కలదు. ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు పలువురు ప్రైవేటు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు అని స్థానిక పెద్దలు సంబంధిత సమాచారాన్ని నా దృష్టికి తెచ్చియున్నారు. కావున VMC ఖాళీ స్థలాన్ని ఆక్రమణదారులకు చెందకుండా వీలైనంత త్వరగా ఖాళీ స్థలం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
(స్థలంఅడ్రస్: కండ్రిక కాలనీ శివాలయం ప్రక్కన)

77/501- 64వ డివిజన్ కుందా వారి కండ్రిక (విలేజి) నందు మురుగునీటి సైడు కాలువలు కొన్ని చోట్ల చెట్ల వేర్లు పెరిగి సైడు కాలువలు పాడైపోయినవి. మరియు గత 20 సం.లుగా ఇంటి నిర్మాణాలు జరిగిన కొన్ని చోట్ల సైడు కాలువలు విరిగిపోయి మురుగునీటి పారుదలకు ఇబ్బందికరంగా ఉన్నవి. కావున ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే మురుగునీటి కాలువలను పునర్ నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

## ప్రత్యేక కమిటీల నుండి వచ్చిన ప్రతిపాదనలు

***రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ :***

**శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.154, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

78/502- గుణదల 1వ డివిజన్ పరిధిలో బుడమేరు కాలువ దగ్గర గంగానమ్మ గుడి నుంచి దావు బుచ్చయ్య కాలనీకి వెళ్ళే దారి యందు రోడ్డును నిర్మించవలసినదిగా కోరుచున్నాను. ఈ రోడ్డు వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగకరముగా వుంటుంది.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.155, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

79/503- BRTS రోడ్డు సత్యనారాయణపురమును ఆనుకొని ఒక సైడు డ్రైన్ ను గతంలో నిర్మాణం చెయ్యడం జరిగింది. ఇది కూడా BRTS రోడ్డు వేసినప్పుడు చెయ్యడం జరిగింది. కానీ, ఆ సైడ్ డ్రైన్ ను అసంపూర్తిగా నిర్మాణం చెయ్యడం వలన మురుగునీరు మరియు వర్షం నీరు పూర్తిగా ప్రవహించక నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది దాని ద్వారా చుట్టు ప్రక్కల ప్రజలకు మలేరియా, టైఫాయిడ్ మరియు డెంగ్యూ వ్యాధులు ప్రబలుచున్నవి. కావున వెంటనే ఆ సైడు డ్రైన్ నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.252, తేది: 29-11-2024 నందు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ కి రిఫర్ చేయడమైనది)*

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.156, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

80/504- 43వ డివిజన్ పరిధిలో గల ప్రజాశక్తి నగర్ లో 4 రోడ్లు వున్నవి. చిన్న చిన్న రోడ్లు కలవు. రోడ్లు అధ్వాన్నముగా వున్నవి. ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. మొన్న వచ్చిన వరదల వలన, ఈ ప్రాంతం అంతా మునిగిపోయినది. కావున, ప్రజల బాధలను దృష్టిలో పెట్టుకొని రోడ్స్ ను వెంటనే వేయగలరని కోరుచున్నాను.

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.157, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

81/505- కుమ్మరి బజార్ గంగానమ్మ గుడి వద్ద గల దొరబాబు గారి క్రాస్ రోడ్డులో యు.జి.డి. శిధిలమై ప్రజలకు సమస్యగా మారినది. కావున, యు.జి.డి., సైడ్ డ్రైన్స్ సౌకర్యంతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.158, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

82/506- తూర్పు నియోజక వర్గములో 2, 3, 5 డివిజన్ లకు సంబంధించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ (గంగిరెద్దుల దిబ్బ) కు ప్రహరీ గోడ లేకపోవడం వలన ఆకతాయిలు ప్రవేశిస్తున్నారు. కనుక, ప్రహరీ గోడ, గేటు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.159, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

83/507- డివిజన్ పరిధిలోని గుణదల RCM చర్చి ప్రక్కన గల ST Colony మెట్లకు రైలింగ్ సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.160, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

84/508- డివిజన్ పరిధిలోని బి.హెచ్. నగర్ క్వారీ లో సైడ్ డ్రైన్స్ సౌకర్యముతో సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.161, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

85/509- మాచవరం వాణీ పబ్లిక్ స్కూల్ ప్రక్కన గల కార్మిక నగర్ 1 మరియు 2 క్రాస్ రోడ్ల సైడ్ డ్రైన్స్ పునర్ నిర్మించి రైలింగ్ సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.163, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

86/510- 15వ వార్డులో గల STP ప్లాంటు నుండి పుట్ట రోడ్డు మొత్తం కృష్ణా నది వరకు డ్రైన్ పాడైపోయినది. క్రొత్తగా డ్రైన్ నిర్మించి పై భాగం నందు స్లాబ్ బిళ్ళలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.164, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

87/511- 7వ డివిజన్ బాడవపేట 1st line రోడ్డు చిన్నపాటి వర్షానికే మునిగిపోతుంది. కావున అధికారులు పరిశీలించి కొత్త రోడ్డు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.165, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

88/512- 33వ డివిజన్ లో ఉన్న పొత్తూరి వారి వీధి పూర్తిగా పాడైపోయినది. కావున ఈ రోడ్డును క్రొత్తగా CC రోడ్డు వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.166, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

89/513- 33వ డివిజన్ లో ఉన్న శేషగిరి రావు వీధి 40 సంవత్సరాల క్రింద రోడ్డు వేశారు. ఆ రోడ్డు పూర్తిగా పాడైపోయినది. కావున ఆ రోడ్డుకు కొత్త CC రోడ్డు వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.167, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

90/514- సింగ్ నగర్ లో గంగానమ్మ గుడి రోడ్డు (డాబా కొట్ల సెంటర్ నుండి చెత్త ఫ్యాక్టరీ వరకు గల రోడ్డు) చాలా పల్లంగా ఉంది. ఇక్కడ చిన్నపాటి వర్షానికే నీళ్ళు నిలుస్తాయి. మొన్నీమధ్య బుడమేరు వరద వచ్చినపుడు 1, 2 రోజులలో సింగ్ నగర్ లో ఉన్న రోడ్లలో నీళ్లన్నీ పోయి రోడ్లు బయట పడ్డాయి. కానీ పైన తెలిపిన రోడ్డు బాగా లోతులో ఉండుట వలన వరద నీరు ఏ మాత్రం తగ్గక అలాగే ఉన్నాయి. 2 మిషన్లతో తోడిన తరువాత గానీ రోడ్డు బయట పడలేదు. ఆ సమయములో ప్రజలు ఎంతగా ఇబ్బందులకు గురి అయ్యారో చెప్పనలవి కాదు. ఈ రోడ్డు సింగ్ నగర్ నడి బొడ్డు లో ఉన్నది. చాలామంది ప్రజలు, బస్సులు, వాహనములు ఈ రోడ్డు నుండే రాకపోకలు సాగించుచున్నారు.

కనుక ప్రజల ఇబ్బందులను దృష్టి నందు వుంచుకొని తక్షణమే సదరు రోడ్డు మొత్తము BT రోడ్డు గా నిర్మాణము చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(ఇందుతోపాటు స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపరచుచున్నాను)*

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.168, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

91/515- 43వ డివిజన్ పరిధిలో గల ప్రజాశక్తి నగర్ లో 4 చిన్న రోడ్డులు కలవు. ఇప్పటి వరకు రోడ్డు మరియు యు.జి.డి. సదుపాయం లేనందున, స్థానిక ప్రజలు బాధపడుచున్నారు. కనుక, రోడ్డు సదుపాయమును కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.169, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

92/516- 43వ డివిజన్ పరిధిలో గల కనకదుర్గా రెడ్డి కాలనీలో వాటర్ లైన్ మరియు డ్రైనేజి నిమిత్తము రోడ్లు మొత్తము పగులగొట్టడము జరిగింది. ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు.

కావున, వెంటనే కనక దుర్గా రెడ్డి కాలనీ లో రోడ్లను వేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.170, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

93/517- 43వ డివిజన్ పరిధిలో గల వి.యం.సి. పార్కు ఉత్తరం వైపున గల రోడ్డు బాగా పల్లముగా ఉండటము వలన కాలువలో నీరు రోడ్డు మీదకు వస్తుంది.

వర్షా కాలములో ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. కావున, ప్రజల బాధలను గమనించి పార్కు ప్రక్కన గల రోడ్డు సి.సి. రోడ్డుగా నిర్మించగలరని కోరుచున్నాను.

**శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.171, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

94/518- 40వ డివిజన్ పరిధిలోని డాల్ఫిన్ బార్ రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ బాగా పాడైపోయినవి. స్థానికులు బాగా ఇబ్బందిపడుచున్నారు. కావున నూతన CC రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తునాను.

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.172, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

95/519- 40వ డివిజన్ పరిధిలోని కోళ్ళఫారం రోడ్డు గతంలో CC రోడ్డుగా ఉన్నది. వాటర్ లైన్ కోసం రోడ్డు త్రవ్వి మళ్ళీ వెయ్యకపోవటం వలన స్థానిక ప్రజలు బాగా ఇబ్బందికి గురౌతున్నారు. కావున CC పాచ్ వర్క్ చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.173, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

96/520- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల రంగూన్ సాహెబ్ వీధి కొంత భాగం అనగా షుమారు 200 Mt. మేర CC రోడ్డు పల్లంగా ఉండటం వలన చిన్నపాటి వర్షానికి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కల్వర్టు కూడా నిర్మించవలసినదిగా కోరుచున్నాము.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.174, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

97/521- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల సభాపతి రోడ్డు హై వే నుండి K.V.B Bank వరకు CC రోడ్డు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.175, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

98/522- 17వ డివిజన్ లో సైడు కాలువలు కొన్ని చోట్ల పాడైపోయినవి. మరమ్మత్తులు చేయించవలసినదిగా, ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.176, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

99/523- 17వ డివిజన్ లో బాపనయ్య రోడ్డు, ఉల్లిపాయల రోడ్డు, వాటర్ ప్లాంట్ రోడ్డు గుంటలు పడి ఇబ్బందికరముగా వున్నవి. క్రొత్త BT రోడ్డు వేయించవలసినదిగా, ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.177, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

100/524- 17వ డివిజన్ తారకరామ నగర్ నందు రోడ్లు గుంటలు పడి యున్నవి. అదే విధంగా లోపల మెట్లు పాడైపోయినవి. ప్రజలు నడవడానికి ఇబ్బందికరంగా ఉన్నది. మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.178, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

101/525- 9వ డివిజన్ లోని వల్లూరు వెంకటరత్నం మాష్టారు వీధిలోని డ్రైన్ మరియు కల్వర్టు పాడైపోయి అధ్వాన్నంగా ఉన్నవి. కావున కొత్తవి వేయించవలసినదిగా కోరుచున్నాను. అదే రోడ్డులో పాడైపోయిన CC రోడ్డును కొత్తది వేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.179, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

102/526- 9వ డివిజన్ లోని మునిసిపల్ స్కూల్ దగ్గరలో కొమ్మా పూర్ణచంద్రరావు వీధిలో 3 రోడ్ల మధ్యలో ఉన్నటువంటి కల్వర్టు శిధిలమై వాహనదారులు పడిపోవుచున్నారు. కావున సరిచేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.180, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

103/527- 9వ డివిజన్ లోని రాఘవ నగర్ రోడ్డు మధ్యలో బద్దలైపోయి రోడ్డు విడిపోయినది. ద్విచక్ర వాహనాలు టైర్లు గాడిలో ఇరుక్కుని వాహనదారులు పడిపోతున్నారు. కావున మధ్యలో తారుతో ప్యాచ్ వర్కు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.181, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

104/528- 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతములో లంకీ సావిత్రమ్మ ఇంటి రోడ్డు నుండి 6-13/3-38 నుండి పాశము సుబ్బారావు వీధి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.182, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

105/529- 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతములో కొంద్రు వారి వీధి నుండి డోరు నెం.6-13/3-41 – కత్తి దుర్గారావు వీధి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

***<u>క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీ యలకల చలపతిరావు, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.62, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

106/530 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట లో ఎర్రకట్ట డౌన్ లో దిగువ భాగమున 19-13-4 నుండి 19-13-3 మరియు 19-12-6 నుండి 19-12-28 వరకు గల వీధిలో సొంత ఇల్లు కలిగి సుమారు 45 సం.ముల నుండి నివసిస్తూ జంగం కోటేశ్వరరావు గారు మరణించినారు. కావున సదరు డోర్ నెంబర్లు గల రోడ్డుకు **"కీ.శే. జంగం కోటేశ్వరరావు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానముల నెం.39, తేది: 17-08-2024 నందు స్థానికుల సంతకములతో కూడిన లెటరు జతపరచి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది మరియు తీర్మానము నెం.44, తేది: 19-11-2024 నందు వాయిదా వేయడమైనది)*

**<u>శ్రీ యలకల చలపతిరావు, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.63, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

107/531 56వ డివిజన్ నందు అల్లు అప్పలనగర్ లో డోర్ నెం.19-14/1-152 నుండి 19-14/1-166 వరకు ఉన్న వీధికి ఆర్.ఆర్. పేటలో సుమారు 50 సం.ల నుండి నివాసము ఉండి సొంత ఇల్లు ఉండి కరుబోతు రామానాయుడు గారు దివంగతులు అయినారు. కావున, పైన ఉదహరించిన వీధికి **"కీ.శే. కరుబోతు రామానాయుడు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.40, తేది: 17-08-2024 నందు స్థానికుల సంతకములతో కూడిన లెటరు జతపరచి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది మరియు తీర్మానము నెం.45, తేది: 19-11-2024 నందు వాయిదా వేయడమైనది)*

**<u>కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.64, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

108/532 గుణదల ప్రాంతములోని కర్మెల్ ఆశ్రమము లోని రోడ్డునకు **"భీమిశెట్టి వెంకట సుబ్బమ్మ గారి వీధి"** గా పేరు పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.
*(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.41, తేది: 17-08-2024 నందు స్థానికుల సంతకములతో కూడిన లెటరు జతపరచి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది మరియు తీర్మానము నెం.46, తేది: 19-11-2024 నందు వాయిదా వేయడమైనది)*

**<u>శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.65, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

109/533 34వ డివిజన్ నందు గల ఖుద్దూస్ నగర్ ఆరు పంపుల బావి రోడ్డుకు ఎటువంటి పేరు లేనందున **డా. బి.ఆర్. అంబేద్కర్ రోడ్డు** గా పేరు పెట్టుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.
*(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.49, తేది: 19-11-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.67, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

110/534 విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాలలు, హై స్కూల్స్ నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ-విద్యార్థులకు క్రీడా నైపుణ్యం వెలికి తీయుటకు వివిధ క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు జనవరి-2025 సంక్రాంతి పండుగ సెలవు దినాల సందర్భముగా నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.301, తేది: 29-11-2024 నందు క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నకు రిఫర్ చేయడమైనది)*

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ M.L.A., గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.68, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

111/535 ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కుందా వారి కండ్రిక కాపురస్తులు మద్దంశెట్టి (లేటు) నాగేశ్వర రావు గారి కుమారుడు మద్దంశెట్టి వీరాంజనేయులు దాఖలు చేసుకున్న అర్జీ విన్నపము ప్రకారము కుందా వారి కండ్రిక – పాయకాపురం ఏరియా పరిధిలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి యొక్క విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే కాంక్షతో చుట్టుప్రక్కల ప్రజల యొక్క అభిప్రాయాన్ని మద్దంశెట్టి వీరాంజనేయులు సేకరించి యున్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి యొక్క విగ్రహ ప్రతిష్ఠకు కుందా వారి కండ్రిక – పాయకాపురం ఏరియా పరిధి ప్రజలు కూడా తమ పూర్తి అంగీకారాన్ని తెలిపియున్నారు. కావున స్వర్గీయ **వంగవీటి మోహనరంగా గారి విగ్రహ** ప్రతిష్ఠను ప్రతిపాదించుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.313, తేది: 29-11-2024 నందు క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నకు రిఫర్ చేయడమైనది).*

**<u>శ్రీ మొహమ్మద్ రుహుల్లా, MLC గారు మరియు శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గార్లు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.70, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

112/536 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్, బ్లాక్ నెం.48లో నిరుపేద కుటుంబములో జన్మించి ఎందరో మహానుభావుల సహాయ సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించి గత 29 సంవత్సరములుగా న్యాయవాదిగా సేవలందించుచూ గత 50 సంవత్సరములుగా చిన్న వయసు నుండి సంఘ సేవకునిగా విజయవాడ నగర ప్రజలకు నిస్వార్థ సేవలు అందించుచూ ఇప్పటి వరకు సుమారుగా 35 మందికి రక్తదానంచేసి, ఎవరైనా ప్రాణాంతకమైన వ్యాధులతో బాధపడుచున్న యెడల అటువంటి వారికి ఆర్థిక సహాయం చేయుచూ ఈ మధ్య కాలంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గారిచే "ఉత్తమ సంఘ సేవకుడు" అవార్డు పొందిన "లాయర్ చింతా చిన్నా" పేరున 59వ డివిజన్, అజిత్ సింగ్ నగర్, బ్లాక్ నెం.48, పడమర వైపున గల వీధికి "లాయర్ చింత చిన్నా వీధి" గాను మరియు ఆ వీధికి అనుబంధముగా వున్న రెండు వీధులకు **"లాయర్ చింతా చిన్నా వీధి - 1వ లైన్", "లాయర్ చింతా చిన్నా వీధి - 2వ లైన్"** గా నామకరణం చేయుటకు ప్రతిపాదించుచున్నాము.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.72, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

113/537 స్థానికుల కోరికపై "డెంటల్ హాస్పిటల్" వద్ద గల "కలపాల వారి వీధి" కి రెండు వైపులా ఆర్చ్ నిర్మించుటకు సిద్ధముగా ఉన్నామని, అందుకు పర్మిషన్ యిప్పించవలసినదిగా, మీరు పర్మిషన్ ఇప్పించిన వెంటనే మా సొంత నిధులతో ఆర్చ్ నిర్మాణం చేయగలమని స్థానికులు కోరియున్నారు. అందుకు అనుమతులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.73, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

114/538 40 వ డివిజన్ పరిధిలో గల డోర్ నెం.76-10/3-1 నుండి 76-10/3-52 వరకు గల రోడ్డు కు ఇప్పటి వరకు ఆ రోడ్డు కు కౌన్సిల్ ఆమోదంతో ఏ పేరు లేనందున, ఆ రోడ్డు లో నివసిస్తూ ఈ మధ్య కాలంలో చనిపోయినటువంటి ప్రముఖ ధ్యాన గురువు మరియు సేవకులు అయిన శ్రీ రేలా కాశిరెడ్డి గారి పేరును నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరినందున, "**శ్రీ రేలా కాశిరెడ్డి వీధి" గా** నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.74, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

115/539 న్యూ రాజరాజేశ్వరీ పేటలో యాదవులు నివాసము వుండే ప్రాంతానికి **"యాదవ బజారు"** గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. యాదవ ప్రజల కోరిక మీద ఈ నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.75, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

116/540 న్యూ రాజరాజేశ్వరీ పేటలో పోలీస్ స్టేషన్ ప్రక్క రోడ్డులో ఎదురుగా నివసిస్తున్న ప్రజల కోరిక మీద సదరు వీధికి **"రాంపిళ్ళ లక్ష్మణరావు గురుస్వామి గారి వీధి"** గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.76, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

117/541 7వ డివిజన్ మొగల్రాజపురం జమ్మి చెట్టు సెంటర్ లో విజయవాడ తూర్పు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు (Late) **"శ్రీ అడుసుమిల్లి జయప్రకాశ్ విగ్రహం"** పెట్టుకోవటానికి అనుమతి కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.77, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

118/542 7వ డివిజన్ మొగల్రాజపురం జమ్మి చెట్టు సెంటర్ నుండి ఆర్.ఆర్.దర్బార్ D.No.32-14-2/B to 40-1-117/C వరకు గల వీధికి విజయవాడ తూర్పు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు **"శ్రీ అడుసుమిల్లి జయప్రకాష్ రోడ్డు"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.78, తేదీ.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

119/543 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ బ్లాకు నెం.39, డోరు నెం.42-39-1 నుండి డోరు నెం.42-39-33 వరకు **"యర్రంశెట్టి వారి వీధి"** గా నామకరణం చేయుటకు ప్రతిపాదన చేయుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.79, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

120/544 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ బ్లాకు నెం.72 మరియు బ్లాకు నెం.73 రిజర్వుడు బ్లాకులకు డోర్ నెం.42-25-6 నుండి డోరు నెం.42-73-26 వరకు **"షేక్ ముంతాజ్ గారి వీధి"** గా నామకరణం చేయుటకు ప్రతిపాదన చేయుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.80, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

121/545 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ బ్లాకు నెం.1 నుండి అనగా తెలుగు బాప్టిస్ట్ చర్చి రోడ్డు నుండి యార్డు రోడ్డు చివర వరకు **"విశ్వనాధపల్లి వారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.81, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

122/546 64వ డివిజన్ పరిధిలోని విలేజ్ కండ్రిక లో మూలగోళ్ళ హరిబాబు గారి కుటుంబం గత 100 సంవత్సరములుగా నివాసం ఉంటూ గ్రామానికి మునుసబుగా విశేష సేవలు అందించడంతో పాటు ఇటీవల ప్రాధమిక వ్యవసాయ సొసైటీ బ్యాంకు ప్రెసిడెంట్ గా స్థానిక రైతులకు సాగునీరు అందుబాటులోకి తెచ్చి మరియు వ్యవసాయ రంగ అనుబంధ రైతులకు అనేక సేవలు అందిస్తూ మరణించియున్నారు. కావున వారి సేవలకు గుర్తుగా స్థానిక ప్రజల కోరిక మేరకు D.No.78-10-38 to 78-7-35 నుండి 78-10-10 to 78-7-33 వరకు ఉన్నటువంటి వీధికి **"మూలగోళ్ళ హరిబాబు వారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.82, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

123/547 64వ డివిజన్ విలేజ్ కండ్రిక లో స్థానిక గ్రామ పెద్దలైన దేవిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి గారు క్రమశిక్షణకు మారుపేరుగా తనదైన వ్యవహార శైలిలో ప్రజలకు సేవలందిస్తూ గ్రామంలో గల రామాలయం నిర్మాణం మరియు ప్రాథమిక పాఠశాల నిర్మాణం మరియు అభివృద్ధిపై దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది. కావున వారి సేవలకు గుర్తుగా స్థానిక ప్రజల కోరిక మేరకు Dr.No.78-10-29 to 78-5-1C నుండి 78-4-55 to 78-5-2 వరకు గల వీధికి **"దేవిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.83, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

124/548 రామరాజు నగర్ గా, చెరువు సెంటర్ గా పిలుచుచున్న సదరు ప్రాంతములో "అల్లూరి సీతా రామ రాజు గారి విగ్రహం నెలకొల్పవలసినదిగా స్థానిక ప్రజల కోరిక.

చెరువు సెంటర్ ప్రాంతములో "గాంధీ, రంగా" విగ్రహములు గల ప్రాంతములో విగ్రహ నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

స్థానిక ప్రజలు తమ సొంత నిధులతో విగ్రహ నిర్మాణమునకు ముందుకు వచ్చియున్నారు. కావున మన్యం వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు **"కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు" గారి విగ్రహం** నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, గౌ. మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.84, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

125/549 స్వర్గీయ బాయన అప్పారావు గారు విజయవాడ చిట్టినగర్ లో దశాబ్దాలుగా నివసించియున్నారనియూ మరియు మహోన్నత చరిత్ర కలిగిన నగరాల కుల పెద్దలలో ఒకరిగా వారు కూడా నగరాల కుల అభివృద్ధికి మరియు ఇతర సామాజిక వర్గాలకు తన వంతు వివిధ రకాలుగా సేవలందించియున్నారు. వారు నివసించిన ఇంటికి ముందు వున్న వీధిని "బాయన అప్పారావు వీధి" అని స్థానికులు పిలుస్తుంటారని తెలియజేసియున్నారు. కాబట్టి ఆ యొక్క వీధికి **"శ్రీ బాయన అప్పారావు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరియున్నారు.

కావున, స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు పై తెలుపబడిన వీధికి **"శ్రీ బాయన అప్పారావు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.85, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

126/550 బాపతి చెన్నారెడ్డి (late), భవానీపురం ఐరన్ యార్డు ముఠా కార్మికుడిగా మరియు కార్మిక నాయకుడిగా కార్మికులకు సేవలందించినారు. వన్ టౌన్ లో ఐరన్ యార్డు మార్కెట్ ఉన్నప్పటి నుండి ముఠా కార్మికులకు సేవలందించటము జరిగింది.

ఊర్మిళా సుబ్బారావు నగర్ ఏర్పడినప్పటి (సుమారు 40 సం.లు) నుండి నివసిస్తున్నారు. బాపతి చెన్నారెడ్డి (late) గారు ప్రజలకు, కార్మికులకు సేవలందించియున్నారు. కావున, డోర్ నెం.76-16-27/9 to 76-17-162 మరియు 76-13-13/A/1 to 76-16-53 వరకు గల ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డు (చర్చి రోడ్డు) ను **"బాపతి చెన్నారెడ్డి గారి రోడ్డు"** గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)*

## *<u>మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ :</u>*

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.59, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

127/551 డివిజన్ లో శానిటరీ ఆఫీస్ క్రొత్తగా నిర్మించడం జరిగింది. దానికి ఒక వైపు ప్రహరీ గోడ లేకపోవుట వలన రాత్రులందు త్రాగుబోతులకు అడ్డాగా మరియు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. అలాగే శానిటరీ సిబ్బంది వాడుకొనుటకు మరుగుదొడ్లను నిర్మించినా నీటి సరఫరా లేనందున అవి వృధాగా పడివున్నవి. కనుక ప్రహరీ గోడ నిర్మాణము మరియు నీటి కొరకు బోరు పంపు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది: 29-11-2024 నందు "సదరు అంశము రెండు ప్రత్యేక కమిటీలకు అనగా లైటింగ్ & పార్కుల ప్రత్యేక కమిటీ కి అలాగే మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ లకు సంబంధించినవి. కావున, సదరు కమిటీలకు రిఫర్ చేయడమైనది".)*

**<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.61, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

128/552 వన్ టౌన్ ప్రాంతములో వున్న ముఖ్యమైన అవుట్ ఫాల్ డ్రైన్స్ అయిన గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైన్ మరియు నైజాం గేట్ అవుట్ ఫాల్ డ్రైన్ రెండూ కూడా రైల్వే ప్లాట్ ఫారమ్ ల క్రింద నుండి మురుగు నీరు పారే క్రమంలో, రైల్వే ట్రాక్ క్రింద ప్రతి సంవత్సరము సిల్ట్ తో పూడుకుపోతుండుట వలన, పూడికతీత పనులు యిబ్బందితో కూడిన ప్రక్రియ. కావున, సిల్ట్ ఆ రైల్వే ట్రాక్ క్రిందకు చేరకుండా అనువైన ప్రదేశములలో సిల్ట్ పిట్స్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.62, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

129/553 డివిజన్ పరిధిలోని బెత్లెహం నగర్ వైపు నుండి దేవినేని నగర్ కొండ ప్రాంతమునకు యు.జి.డి. సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.63, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

130/554 కుమ్మరి బజార్ గంగానమ్మ గుడి వద్ద గల దొరబాబు గారి క్రాస్ రోడ్డు లో యు.జి.డి. శిధిలమై ప్రజలకు సమస్యగా మారినది. కావున UGD, సైడ్ డ్రైన్ సౌకర్యంతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.65, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

131/555 64వ డివిజన్ లో కొత్తగా అభివృద్ధి చెందుతున్న మణికంఠ నగర్, భీమిరెడ్డి వెంకట రెడ్డి నగర్ ప్రాంతము లందు యు.జి.డి. లైన్స్ వేయవలసినదిగా కోరుచున్నాను.

గత కొద్ది సం.ము లుగా ఈ ప్రాంతమంతయూ నివాసితులు పెరిగియున్నారు. సదరు పరిస్థితులను దృష్టినందుంచుకొని వీలైనంత తొందరగా UGD లైన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.66, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

132/556 17వ డివిజన్ లో లక్కీ బార్ ఎదురు రోడ్డు Dr.No.41-29/2-20 నుండి 41-29/2-31 వరకు అదే విధంగా 41-29/2-32 నుండి పుట్ట రోడ్డు వరకు అదే విధంగా 41-29/3-25 నుండి 41-29/3-41 వరకు అండర్ గ్రౌండ్ పైపులు పాడైపోయి డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయినది. వీలైనంత త్వరగా క్రొత్త పైపు లైన్లు వేయుటకు ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.67, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

133/557 రాబోవు వేసవి కాలం మంచినీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా నగర ప్రజలందరికీ అవసరానికి సరిపోవు విధంగా మంచినీరు సప్లయి చేయుటకు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.68, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

134/558 విజయవాడ నగరంలో ఉన్న డ్రైన్స్ నందు మురుగు నీరు పారుదల జరగడానికి ఆటంకంగా ఉన్న డ్రైన్లు అన్నిటికీ వెంటనే అవసరమైన రిపేర్లు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.69, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

135/559 విజయవాడ నగరంలో వివిధ రోడ్లపై ఉన్న కల్వర్టులకు సిల్టు పిట్స్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.70, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

136/560 40వ డివిజన్ పరిధిలోని గాంధీ బొమ్మ రోడ్డు, కోళ్ళ ఫారం రోడ్డు, చర్చి రోడ్డు, ఆకుల రాజేశ్వర రావు మిల్ రోడ్డులో తరచూ UGD పొంగిపొర్లుతూ ఉంటుంది. స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున 40వ డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లకు పూర్తిగా మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేసి పూడికను తీయించినట్లైతే మురుగునీరు రోడ్ల పైకి పొంగకుండా ఉంటుంది. కావున ఈ సమస్య మరలా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

## *<u>లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ :</u>*

**<u>శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.24, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

137/561 32వ డివిజన్ లో శానిటరీ ఆఫీస్ క్రొత్తగా నిర్మించడం జరిగింది. దానికి ఒక వైపు ప్రహరీ గోడ లేకపోవుట వలన రాత్రులందు త్రాగుబోతులకు అడ్డాగా మరియు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. అలాగే శానిటరీ సిబ్బంది వాడుకొనుటకు మరుగుదొడ్లను నిర్మించినా నీటి సరఫరా లేనందున అవి వృధాగా పడివున్నవి. కనుక ప్రహరీ గోడ నిర్మాణము మరియు నీటి కొరకు బోరు పంపు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది: 29-11-2024 నందు "సదరు అంశము రెండు ప్రత్యేక కమిటీలకు అనగా లైటింగ్ & పార్కుల ప్రత్యేక కమిటీ కి అలాగే మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ లకు సంబంధించినవి. కావున, సదరు కమిటీలకు రిఫర్ చేయడమైనది".)*

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.25, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

138/562 వాంబే కాలనీ 60వ డివిజన్ నందు శారదా స్కూల్ మరియు ప్రక్క రోడ్డు నందు నూతన కరెంటు స్థంభాలు మరియు లైట్స్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.
*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.392, తేది: 29-11-2024 నందు లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది)*

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.26, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :</u>**

139/563 43వ డివిజన్ పరిధిలో 10 పార్కు స్థలాలు వున్నవి. పార్కు స్థలాలు కబ్జాకు గురి అయ్యే అవకాశములు ఎక్కువగా వున్నవి. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని పార్కు స్థలాలకు ప్రహరీలు నిర్మించగలరు.

పార్కులను అభివృద్ధిపరచి ప్రజలకు ఉపయోగపడగలరని కోరుతున్నాను. కార్పొరేషన్ స్థలాలను కాపాడగలరని కోరుతున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.27, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

140/564 సింగ్ నగర్ లో గంగానమ్మ గుడి రోడ్డు సరాసరి వస్తే క్రొత్త వాంబే కాలనీ మొదలవుతుంది. బ్లాక్ నెంబర్లు: 50, 49 (మధ్యలో రోడ్డు); 48, 47 ప్రక్కన ఐకాన్ పార్కు ఇంత వరకు అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ప్రాంతము అసాంఘిక కార్యకలాపాలకు, బ్లేడ్ బ్యాచ్ కు నెలవు గా మారింది. ఇక్కడి ప్రాంత ప్రజలందరూ తీవ్ర భయభ్రాంతులకు గురియగుచున్నారు.

కనుక, సత్వరమే ఈ పార్కును సుందరముగా తీర్చిదిద్ది, అందు పిల్లల ఆట పరికరములను, పెద్దలకు వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణమును ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
(యిందుతోపాటు స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది)

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.28, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

141/565 దేవినగర్ "8" వ లైన్ "ఆచంట వెంకట రత్నం నాయుడు" బ్రిడ్జి నుండి రైల్వే ట్రాక్ వరకు గల 80 అడుగుల రోడ్డు నకు పెద్ద లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.29, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

142/566 దేవినగర్ పంప్ హౌస్ నుండి ఆచంట వెంకట రత్నం బ్రిడ్జి వరకు బుడమేరు వైపు గల ఖాళీ స్థలము నందు స్థానిక ప్రజల కోరిక ప్రకారం పార్కు మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.30, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

143/567 17వ డివిజన్ లో మసీదు రోడ్డు చివర కరకట్ట వద్ద సిద్ధం కృష్ణా రెడ్డి కమ్యూనిటీ హాల్ దగ్గర, బసవపున్నయ్య కొట్టు వద్ద దేవెండ్ల ఆంజనేయ రోడ్డు సుధాకర్ హాస్పిటల్ వద్ద, అదే విధంగా ఉల్లిపాయల రోడ్డు దగ్గర మినీ హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.31, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

144/568 62, 63వ డివిజన్ లకు సంబంధించి పైపుల రోడ్డు నుండి సుందరయ్య నగర్ LBS నగర్ కట్ట మీద రాత్రి పూట బాగా చీకటి ఉండటం, అక్కడ ఒక మసీదు మరియు ఒక చర్చి వుండటం వలన ప్రార్ధనా సమయంలో బాగా ఇబ్బందిగా ఉండటం వలన అక్కడ ఉన్న కరెంటు పోల్స్ మీద క్రొత్తగా లైట్లు అమర్చవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అత్తులూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.32, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది :**

145/569 48వ డివిజన్ కొండ ప్రాంతంలో చాలా చోట్ల క్రొత్త స్తంభాలు వేయాలి మరియు ఓల్టేజి తగ్గుతుంది. దాని నిమిత్తం 3వ లైన్ వేయాలి. కొన్ని స్తంభాల నుంచి మెయిన్ లైన్లు ఇళ్ళ పై నుంచి వెళుతున్నాయి. దాని నిమిత్తం Angular వేయాలి. పైన తెలిపిన సమస్యలన్నీ సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొనగలరని కోరుచున్నాను.

## *మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ :*

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ప్రస్తుతము వి.యం.సి. పరిధిలోని అన్ని సచివాలయాలతో అనుసంధానం చేస్తూ మహిళా రక్షణ కమిటీల ద్వారా మహిళా వికాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన రక్షణ చర్యలు తీసుకొనుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.**

146/570 విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ నందు మహిళా వికాస కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలపై వివిధ ప్రాంతాలలో ఉపాధి పని ప్రదేశాలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళలు, బాలికలపై జరుగుచున్న లైంగిక వేధింపులు, హింసాత్మక సంఘటనల నిరోధానికి, మహిళలకు తగిన రక్షణ కల్పించు కేంద్రాలుగా "మహిళా వికాస కేంద్రాలు" పని చేయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను ఇప్పటివరకు డ్రోన్లపై శిక్షణ జరిగియుండలేదు. కాబట్టి డ్రోన్స్ కార్పోరేషన్ తో అనుసంధానం చేసుకొని విద్యావంతులైన మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది.**

147/571 గౌ!! ముఖ్యమంత్రి వర్యుల పిలుపు మేరకు డ్రోన్ల ను ఉపయోగించే విధానములో విద్యావంతులైన మహిళలను ముందుకు తీసుకురావలసిన బాధ్యత మనందరికీ వున్నది.

ఆసక్తి కలిగి విద్యావంతులైన మహిళలకు డ్రోన్ల ను ఉపయోగించే విధానముపై ట్రైనింగ్ క్లాసులు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వము చేయూత నివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

## *ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ :*

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను సంబంధిత సెక్షన్ అధికారుల వద్ద నుండి ఆడిట్ అభ్యంతరములకు సమాధానము రాబట్టి ఆడిట్ డిపార్టుమెంటు వారికి పంపించి త్వరలో అభ్యంతరములు డ్రాఫ్ట్ చేయుటకు గాను ఆడిట్ రిపోర్ట్ కాపీని పరిశీలన నిమిత్తము సమర్పించుటకు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.**

148/572 విజయవాడ నగరపాలక సంస్థ ఆదాయ, వ్యయాల ఆర్థిక, ఆడిట్ జరిగిన అంశాలు April, 2021 నుండి 31 అక్టోబర్, 2024 వరకు ఆర్థికాంశములపై చర్చించుటకు సమగ్ర రిపోర్టు తయారుచేసి ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ నందు పొందుపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది. రిపోర్టు నందు గల లోపాలు కౌన్సిల్ సమావేశములో ప్రతిపాదనగా ప్రవేశపెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ:

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ప్రజాఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.10-01-2025 నందు సదరు ప్రతిపాదనను పెండింగ్ సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకొనవలసినదిగా ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.**

149/573 నగరంలో వివిధ డివిజన్ల నుండి ప్రజలు వివిధ సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (PGRS) నందు ప్రతి సోమవారం యిస్తున్న ప్రజా ఫిర్యాదులు పరిష్కరించడానికి వాటిపై అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చేపట్టుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ కి ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.25-03-2025**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

150/574- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.21,000/-ల వేతనం చెల్లించడం జరుగుచున్నది.

అలాగే పార్కు సెక్షన్ మరియు ఇంజనీరింగ్ సెక్షన్ లలో పనిచేయుచున్న కార్మికులకు (వర్కర్ల కు) కేవలం రూ.15,000/-లు మాత్రమే యిచ్చుచున్నారు. ESI, EPF రికవరీలుపోను కేవలం రూ.12,900/-లు మాత్రమే చేతికి అందుచున్నది. నగరంలో యింటి అద్దెలు, ఆటో ఛార్జీలు, బస్ ఛార్జీలు, కరెంటు ఛార్జీలు మరియు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగిపోయినందున, కార్మికులకు వచ్చే వేతనం సరిపోక పలు ఆర్థిక యిబ్బందులు ఎదుర్కొనవలసివచ్చుచున్నది.

కావున, పార్కు సెక్షన్ మరియు ఇంజనీరింగ్ సెక్షన్ లలో పనిచేయుచున్న కార్మికులకు వేతనం నెలకు రూ.15,000/-ల నుండి రూ.21,000/-లకు పెంచుటకు చర్యలు గైకొనవలసినదిగా కోరడమైనది.

151/575- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గోరంట్ల, గుంటూరు వారి సర్క్యులర్ నెం.ఆర్.సి.నెం.12033/8/2018/M2, తేది: 09-05-2018 ప్రకారం రాష్ట్రం లోని మునిసిపాలిటీలు, కార్పోరేషన్స్ నందు పనిచేయుచున్న అందరు అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, బూట్లు, సబ్బులు, చెప్పులు మరియు కొబ్బరి నూనె వగైరా యివ్వవలసినదిగా ఆదేశించియున్నారు.

అదే మాదిరిగా విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ (హార్టికల్చర్) సెక్షన్ నందు పనిచేయుచున్న Workers, Gardners వగైరా సిబ్బందికి కూడా మాస్కులు, గ్లౌజులు, బూట్లు, సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె మరియు యూనిఫారం కూడా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

152/576- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్స్ 2 వున్నవి. ఈ రెండు సెంటర్స్ నందు రక్త పరీక్ష కేంద్రాలు ఉన్నందున, 2 ఏ.సి.లు (A.C) ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

153/577- 60వ డివిజన్ వాంబే కాలనీ దాదాపు 20 సంవత్సరముల క్రితం విజయవాడ అనేక ప్రాంతాల నుంచి వాంబే స్కీం క్రింద ఇళ్ళు మంజూరు చేసినారు. కానీ దాదాపుగా 750 కుటుంబాలకు ఎటువంటి డాక్యుమెంట్స్ యివ్వలేదు. రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు డాక్యుమెంట్ లేనిదే రిజిస్ట్రేషన్ చేయలేమని చెప్పినారు. కావున, 750 కుటుంబాలకు డాక్యుమెంట్స్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఈ 750 కుటుంబాల వివరాలను జిరాక్స్ తీసి సి.పి. గారికి అందించడం జరిగింది.

**శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ, 39వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

154/578- విజయవాడలోని 39వ డివిజన్ లోని ఆంజనేయస్వామి వీధి నందు ఉత్తరం వైపు గల దారికి నేటి వరకు వీధి పేరు పెట్టనందున అక్కడి ప్రజలు ఆ రోడ్డుకు డోర్ నెం.1-4/6-13 నుండి 1-4/6-18 వరకు గల దారికి "శ్రీ లక్ష్మి నరసింహ వీధి" గా పేరు

పెట్టుటకు స్థానికుల కోరిక మేరకు ఈ వీధి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికుల సంతకములతో కూడిన లేఖను యిందుతో జతపరచడమైనది)*

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

155/579- ప్రస్తుతం వేసవి కాలం మంచినీటి సమస్యతో నగర ప్రజలు ఎదుర్కొనుచున్న యిబ్బందుల రీత్యా నగర ప్రజలకు శుద్ధి చేయబడిన మంచి నీటిని అవసరానికి సరిపోవు విధంగా సప్లై చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

156/580- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధి లేబరు కాలనీ స్థలం లో క్రీడా స్టేడియం నిర్మాణం చేయుటకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 7 కోట్లు నిధులు మంజూరు చేసినది. అ నిధుల ద్వారా కొంత నిర్మాణ పనులు ప్రారంభించబడినవి. కానీ నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలుపుదల చేయబడినవి.

కావున, వెంటనే స్టేడియం నిర్మాణం పూర్తి చేయుటకు తగిన నిధులు మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

157/581- విజయవాడ నగరంలో వున్న వీధి వ్యాపారస్తులు (స్ట్రీట్ వెండార్స్) గా వున్న వారందరినీ గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరుచేసి సుప్రీమ్ కోర్టు జారీ చేసిన ఆదేశముల ప్రకారం వెండార్స్ అందరి వ్యాపారం అభివృద్ధి కి నగరపాలక సంస్థ ద్వారా తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

158/582- విజయవాడ నగరంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ తదితర సామాజిక పింఛన్లు పొందుటకు అర్హులైన లబ్దిదారుల నుండి సచివాలయాల ద్వారా ధరఖాస్తులు స్వీకరించాలని, అర్హులైన లబ్దిదారులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయు విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేయాలనీ కోరుతూ ప్రతిపాదించడమైనది.

159/583- విజయవాడ నగరంలో JnNURM పథకం ద్వారా జక్కంపూడి YSR కాలనీ, వాంబే కాలనీ, కబేళా ప్రాంతాలలో నిర్మిస్తున్న నివాస గృహాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయుటకు మరియు కేటాయించబడిన లబ్దిదారులకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు ఆ నివాస గృహాలు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

160/584- గుణదల 1వ డివిజన్ నుండి వున్న రోడ్ల కు గల వీధి పేర్ల వివరములు తెలియజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ యలకల చలపతి రావు, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

161/585- నగరపాలక సంస్థ బిల్డింగ్ లో ఉన్నటువంటి మహిళలు మరియు పురుషులు ఉపయోగించే పబ్లిక్ టాయిలెట్స్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ నందు వున్నవి. టాయిలెట్స్ చాలా పాడైపోయి, దుర్వాసనతో అధ్వాన్నముగా వున్నవి. కావున, వాటి స్థానములో అన్నీ రిపేర్ చేసి మోడరన్ గా తయారు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (కౌన్సిల్ బిల్డింగ్)

162/586- నగరపాలక సంస్థ పరిధిలో గల 56వ డివిజన్ నందు పాత రాజ రాజేశ్వరి పేట నందు చాలా రోడ్లు వున్నవి. సదరు రోడ్ల నందు ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతాలలో కరెంటు స్తంభాలు లేక, వెలుతురు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. చీకటి ప్రాంతాల్లో బ్లేడ్ బ్యాచ్ లు మరియు మందు బాబులు, రౌడీ మూకలు ఎక్కువ గా వుండుట వలన, ప్రజలు వారి వలన యిబ్బందులు పడుచున్నారు. కావున, మొత్తం పాత రాజ రాజేశ్వరి పేట లో కరెంటు స్తంభాలు లేనిచోట్ల కరెంటు స్తంభాలు వేయుటకుగాను ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు వారు సుమారు రూ.20,00,000/-లు ఎస్టిమేట్ ను వేసి వి.యం.సి. వారికి యిచ్చియున్నారు. కావున,

సదరు పనిని శాంక్షన్ చేసి, డివిజన్ కు కరెంటు స్తంభాలు, లైట్స్ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

163/587- 43వ డివిజన్ పరిధిలో గల మసీదు రోడ్డు, మంగమ్మ కొట్టు రోడ్డు, దశరధరామి రెడ్డి రోడ్డు, మద్దిరాల పోతిరెడ్డి రోడ్డు మొదలగు రోడ్లు వాటర్ లైన్ల కోసము రోడ్లు అన్నీ పగులకొట్టారు.

పైన తెలిపిన రోడ్లు అన్నీ బాగాలేక పోవుట వలన ప్రజలు మరియు ముసలి వారు యిబ్బందులు పడుచున్నారు. వెంటనే శాంక్షన్ చేసి సి.సి. రోడ్లు వేయగలరు.

164/588- 43వ డివిజన్ లో బడుగు, బలహీన వర్గాలు, పేదలు, ముఠా కార్మికులు, రోజు వారీ కూలి పనులు చేసుకునే వారు ఎక్కువగా నివసిస్తున్నారు.

పేద వర్గాల కోసం కళ్యాణ మండపం లేక పోవుట వలన చిన్న చిన్న ఫంక్షన్స్ చేసుకొనుటకు ప్రజలు యిబ్బందులు పడుచున్నారు.

కార్మికులు, కర్షకులు, రిక్షా పుల్లర్స్, అటో కార్మికులను దృష్టిలో పెట్టుకొని కళ్యాణ మండపం నిర్మించగలరని కోరుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

165/589- 6వ డివిజన్ మెట్రో ఎదురుగా గల ఇజ్జాడ అప్పల నాయుడు వీధి లో 7వ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైన్, మెట్లు మరియు సైడు కాల్వలు వేయవలసినదిగా కోరడమైనది.

166/590- మధురా నగర్ లో వున్న కొండ పైన గల బెల్లపు శ్రీరాములు స్కూల్ నందు వున్న 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల విద్యార్థులను వేరే స్కూల్ కు మార్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. వాటి వలన పిల్లలు, ట్రాఫిక్ సమస్య ఎదుర్కొనుట జరుగుతుంది. దానిని యధా స్థానములో ఉంచవలసినదిగా కోరడమైనది. పిల్లలు, దూర ప్రాంతములకు వెళ్ళుట వలన యిబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

167/591- మధురా నగర్ లో కోకో కోలా స్ట్రీట్ ప్రక్కన గల సందు నుండి భగత్ సింగ్ రోడ్డు వరకు గల కొండ ప్రక్కన వున్న సందుకు సి.సి. రోడ్డు మరియు సైడ్ కాల్వలు వేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

168/592- అపార్ట్ మెంట్స్, సచివాలయము ఎదురుగా వుండే రోడ్డు బాగా పాడైపోయినది. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున, ఆ రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

169/593- 41వ డివిజన్ లోని దర్గా ప్రాంతము నుండి స్వాతి వరకు వున్న ప్రధాన కాల్వ పైన వున్న మ్యాన్ హోల్స్ దూరంగా ఉండుట వలన "సిల్ట్" సరిగ్గా తీయలేకపోవుట వలన కాల్వలోని నీరు రోడ్డు మీదకు వచ్చి అచ్చుట నివసిస్తున్న దర్గా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు.

మురికి నీరు నిల్వ ఉండుట వలన దుర్వాసన మరియు దోమలు విపరీతంగా పెరుగుచున్నవి.

కావున, కాల్వ పై భాగమున మ్యాన్ హోల్స్ దగ్గర గా అనగా 10 అడుగులకు ఒకటి చొప్పున మ్యాన్ హోల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

170/594- స్వాతి థియేటర్ రోడ్డు, ఆర్.ఆర్. హోటల్ వద్ద గల డివైడర్ ను స్థానిక వ్యాపారస్తులు ధ్వంసం చేసియున్నారు. సదరు విషయమును అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళటం జరిగింది.

పగుల గొట్టిన ప్రాంతములో ప్రజలు, విద్యార్థులు రోడ్డు దాటడం వలన ప్రమాదములు జరుగుచున్నవి. అధికారులు వెంటనే సదరు ప్రాంతములో ధ్వంసం అయిన డివైడర్ ను తిరిగి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

171/595- ది.17.08.2022న జరిగిన కౌన్సిల్ సమావేశములో తీర్మానము నెం.110/250న డోర్ నెం.51-2-14/D నుండి సూర్య ప్రకాశ్ గారి ఇంటి వరకు **"కోనేరు వారి వీధి"** గా పేరు పెట్టవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ నందు ఆమోదించడం జరిగినది. కానీ పొరపాటున సదరు డోర్ నెం.51-2-14/D "3వ డివిజన్" కు సంబంధించిన ప్రాంతమై ఉండుట వలన కౌన్సిల్ సమావేశములో అమోదించబడిన అంశము నెం.110/250 ను ఉపసంహరించుకొనుచున్నాను. కావున, నా యొక్క ప్రతిపాదనను ఆమోదించవలయును.

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

172/596- లోటస్ ల్యాండ్ మార్క్ 3 & 4 డివైడర్ లో గల మొక్కలు నీరు లేక ఎండిపోవుచున్నవి. నగరపాలక సంస్థ వారు ప్రతి రోజూ జి.యస్. రాజు రోడ్డు లోని డివైడరు మొక్కలకు నీరు పెట్టడం జరుగుతోంది. అలాగే లోటస్ లో గల డివైడర్ మొక్కలకు కూడా ప్రతి రోజూ నీరు పోసే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, గౌరవ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.71, తేది: 10-01-2025 నందు ఆమోదిస్తూ, "ప్రతిపాదనలో తెల్పిన విగ్రహమును స్వంత నిధులతో ఏర్పాటు చేయుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది":-</u>**

173/597- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని నెహ్రూ బొమ్మ సెంటర్, శ్రీ తేలప్రోలు రాజా హై స్కూల్ ప్రక్కన సందు వద్ద స్వాతంత్ర్య సమరయోధులు మరియు మాజీ శాసన సభ్యులు "శ్రీ పోతిన చిన్నా" గారి విగ్రహమును ఏర్పాటు చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరియున్నారు.

కావున, స్థానిక ప్రజల కోరిక మేరకు నెహ్రూ బొమ్మ సెంటర్, శ్రీ తేలప్రోలు రాజా హై స్కూల్ ప్రక్కన **"శ్రీ పోతిన చిన్నా గారి విగ్రహము"** ఏర్పాటునకు కావలసిన చర్యలను సత్వరమే తీసుకొనవలసినదిగా కోరడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

174/598- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు, 2023 జూలై 1వ తేదీ నుండి వేతనాలు 12వ వేతన సవరణ కమీషన్ ద్వారా సవరించి అమలు జరపవలసి ఉన్నది.

కావున AP రాష్ట్ర ప్రభుత్వం 12వ వేతన సవరణ కమీషన్ కు చైర్మన్ ను మరియు కమిటీ సభ్యులను నియమించి PRC రిపోర్ట్ పొందుట ద్వారా గానీ లేక రాష్ట్ర ప్రభుత్వమే 12వ PRC ని డైరెక్టుగా అమలు జరుపుట ద్వారా గానీ వేతనాలు సవరించి అమలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

175/599- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2023 జూలై 1 నుండి నేటి వరకు చెల్లించవలసిన 4 (నాలుగు) కరువు భత్యం (డి.ఏ) బకాయి వేతనాలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బాలి గోవింద్, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

176/600- 36వ డివిజన్ లో నూతనంగా నిర్మించుచున్న గృహ నిర్మాణాల యొక్క వివరములు తెలుపవలసినదిగా అధికారులను కోరియున్నారు. ఎటువంటి స్పందన లేదు.

అనుమతి లేని ప్లానులు, సెట్ బ్యాక్ వదలకుండా అనేక నిర్మాణములు జరుగుతున్నవి. నిర్మాణములు జరుగుతున్నపుడు ప్రక్కన ఉన్న వారితో గొడవలు జరుగుచున్నవి.

సదరు పరిస్థితులను దృష్టి నందుంచుకొని ప్లాను కాపీలను నిర్మాణ భవనం ముందు పెట్టవలసినదిగా అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

177/601- నగరపాలక సంస్థకు చెందిన C.V.R. కాంప్లెక్స్ నందు గల కళ్యాణమండపమును ఈ మధ్య కాలములో వేలంపాట పిలువట లేదు.

లక్షలాది రూపాయలు నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చే సదరు కళ్యాణమండపమును వేలంపాట ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

178/602- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదలకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని కొన్ని పనులను అత్యవసరంగా భావించి నామినేషన్ ప్రాతిపదికన పనులు కేటాయించడం జరిగింది. వరదలు నిమిత్తం జరిగిన పనులకు కార్పోరేషన్ నుండి కొంతమందికి బిల్లులు చెల్లించారు. కొంతమందికి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. పెండింగ్ బిల్లులు ఉన్న వారికి వీలైనంత త్వరగా బిల్లులు చెల్లింపులు చేయాలని ప్రతిపాదిస్తూ కోరుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

179/603- విజయవాడ నగరంలో పూర్తిగా స్వచ్ఛ సర్వేక్షణ్ కాని నగర పరిశుభ్రతకు పూర్తి స్థాయిలో CMOH గారిని నియమించాలని మరియు ఇంఛార్జి స్థానంలో పూర్తి స్థాయి అధికారులను నియమిస్తే పరిపాలన సౌలభ్యంగా ఉండి ప్రజలకు మరియు పాలన సామర్థ్యంతో ఎంతో సమర్ధవంతంగా పని చెయ్యడానికి అవకాశం ఉంటుంది. కావున పూర్తి స్థాయి బాధ్యతలతో అధికారులను నియమించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

180/604- 33వ డివిజన్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ASR Park నందు Street Light ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>దీ.25-03-2025 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

181/605- విజయవాడ నగరపాలక సంస్థ లోని వివిధ విభాగముల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇద్దరు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిలు తీర్మానము నెం.45, తేది.30-10-2019 మరియు కౌన్సిలు తీర్మానము నెం.30, తేది.22-06-2020 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇద్దరు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కంప్యూటర్ కు సంబంధించి M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు.

జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్సు (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:17-01-2022 ప్రకారము గవర్నమెంట్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.21,500/-లు ది:01-01-2022 నుండి వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

ది:01-04-2024 నుండి ది:31-03-2025 వరకు 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇద్దరు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు వేతనములు చెల్లించుచూ కౌన్సిలు తీర్మానము నెం.525, తేది.30-01-2024 ప్రకారము ది.31-03-2025తో ముగియుచున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మందిని ది:01-04-2025 నుండి ది:31-03-2026 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.18,500/-లు చొప్పున చెల్లించుటకును, అందులకు 2025-2026 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.1,13,22,000/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు ఇద్దరికి ది:01-04-2025 నుండి ది:31-03-2026 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.21,500/-లు చొప్పున చెల్లించుటకును అందులకు 2025-2026 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.5,16,000/-లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి6-112947/2021 E.No.26954)

182/606- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి రోజు 550 – 600 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఆ చెత్తను గృహాల నుండి సేకరించి సింగ్ నగర్ మరియు ఆటోనగర్ ట్రాన్సఫర్ స్టేషన్లకు తరలించుట జరుగుచున్నది. ఈ చెత్త తరలించు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్ టిప్పర్లు, బిగ్ కాంపాక్టర్లు, స్మాల్ టిప్పర్లు, స్మాల్ కాంపాక్టర్లు, ఎయిర్ టెక్, జే.సి.బి & ప్రొక్లైనర్, స్కిడ్ స్టీర్ లోడర్లు, డీసిల్టింగ్ మిషన్లు మరియు చిన్న జెట్టింగ్ మిషన్లను వినియోగించుట జరుగుచున్నది. ఈ నిరంతర సేకరణ మరియు తరలింపు సేవలు అంతరాయము కలగకుండా వాహనాలకు వచ్చు మరమ్మత్తులను త్వరితగతిన మరమ్మత్తు చేయుటలో బాగంగా వెహికల్ డిపో లో పనిచేయుచున్న మెకానిక్స్ మరియు హెల్పర్స్ డిపో నందు 24 గంటలు, 3 షిఫ్టులో విధులను నిర్వహించడం జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 268 వివిధ రకముల వాహనాల నిర్వహణ మరియు మరమ్మత్తు పనులు నిమిత్తము 10 మంది పర్మినెంట్ మెకానిక్స్, హెల్పర్స్ మరియు 58 మంది APCOS మెకానిక్స్, హెల్పర్స్ పని చేయుచున్నారు. ఈ APCOS కార్మికులుగా పనిచేయుచున్న మెకానిక్స్ మరియు హెల్పర్స్ వాహనాల మరమ్మత్తులు చేయుటకు ప్రమాదాలను కూడా లెక్కచేయకుండా వారికి చెప్పిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తారు. వాహనాలలో నిలువ ఉన్న వ్యర్థాలు వాహన రిపేర్ పని చేయు సమయములో పనిచేయుచున్న వారిపై పడుతూ ఉంటాయి. అందువలన చర్మవ్యాదులు వివిధ రకాల రోగాల బారిన పడుతుంటారు. కావున ఇటువంటి పరిస్థితులలో మానవతా దృక్పథంతో విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు చెత్త తరలించు డ్రైవర్లకు, క్లీనర్లకు ఇప్పటికే హెల్త్ ఎలవెన్స్ తో కలిపి G.O.Ms. నెం: 01, ది.01-01-2024 ప్రకారము అదే శానిటేషన్ వాహనాలకు మరమ్మత్తుల పని చేయుచున్న ఈ 58 మంది మెకానిక్స్ మరియు హెల్పర్స్ కు కూడా రూ. 24,500/- లు మెకానిక్స్ కు మరియు రూ.21,000/- హెల్పర్స్ కు హెల్త్ ఎలవెన్స్ తో కలిపి చెల్లించుటకు ప్రభుత్వము వారి నుండి అనుమతి పొందు నిమిత్తము గౌరవ C&DMA మరియు స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ గార్లకు లేఖను పంపుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.వి1-104171/2025)

183/607- కమిషనరు & డైరెక్టర్ MA&UD డిపార్ట్మెంట్ వారు లేఖ ఆర్.ఓ.సి. నెం. 11030/17/2025G. తేది:07-02-2025 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ పరధి, యమ్. జి. రోడ్డు నందు గల ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియమును పూర్తి స్థాయిలో ఆధునీకరించి, రాష్ట్ర స్థాయి క్రీడలు మరియు 2027 లో జరుగబోవు జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించుటకు గాను ముందస్తు చర్యలలో భాగముగా ఇందిరాగాంధీ స్టేడియము జాతీయ ప్రమాణాలతో పూర్తి స్థాయిలో సిద్ధపరచుటకు స్టేడియము ను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (SAAP) వారికి ఈ క్రింది తెలుపబడిన షరతులతో బదలాయింపు చేయవలసినదిగా కోరియున్నారు.

1) ఇందిరా గాంధీ స్టేడియము యాజమాన్యం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (VMC) వద్దనే ఉంటుంది, అయితే SAAP దాని పనితీరు, నిర్వహణ మరియు అప్‌గ్రేడేషన్‌కు బాధ్యత వహిస్తుంది.
2) క్రీడా కార్యకలాపాలు, కార్యక్రమాలు, పోటీలు మరియు కోచింగ్ శిబిరాల క్యాలెండర్‌ను SAAP, VC & MD నిర్ణయిస్తారు.
3) రాష్ట్ర లేదా జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు లేనప్పుడు, స్టేడియం ప్రజలకు తెరిచి ఉండాలి.

ఇందు విషయమై, రికార్డులను పరిశీలించగా ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియము 15.92 ఎకరములలో NTS No. 492 & 493, వార్డు నెం.10, బ్లాక్ నెం.18 లో విస్తరించియున్నది. ఇందులో 5 ఎకరములు పెవిలియన్ గాను, 1.45 ఎకరములు గ్యాలరీ ఏరియా గాను మరియు 9.47 ఎకరములలో వాణిజ్య సముదాయములు, పార్కింగ్, యుటిలిటీస్ వగైరా లు ఉన్నవి. తదుపరి 1985 వ సంవత్సరములో నగరపాలక సంస్థ వారు 75 వాణిజ్య సముదాయములను, కార్యాలయములను జి+2 ఫ్లోర్ లలో నిర్మించి యున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ నందు వాణిజ్య సముదాయములు మరియు 1 వ ఫ్లోర్ నందు 5 ప్రభుత్వ కార్యాలయములు, 4 సచివాలయములు మరియు ప్రేవేట్ కాలేజి (నలంద) మరియు 2వ & 3వ ఫ్లోర్ లలో ప్రైవేట్ కాలేజీ (నలంద) అద్దె ప్రాతిపదికన ఇచ్చి యున్నారు. మరియు ప్రస్తుతము ఇందిరా గాంధీ స్టేడియము నుండి వాణిజ్య సముదాయములు మరియు కార్యాలయముల అద్దె ద్వారా మాత్రమే ఆదాయము వచ్చుచున్నందున ఇందిరా గాంధీ స్టేడియము లో గల పెవిలియన్, గ్యాలరీ మరియు పార్కింగ్ కు అవసరమైన స్థలము లో జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణముగా ఆధునీకరించినచో స్థానిక క్రీడాకారులకు అత్యాధునికరమైన క్రీడా పరికరములు శిక్షణ పొందగలరు మరియు స్థానిక ప్రజలకు మంచి అవకాశములు లభించగలవు. అందులకు గాను కమిషనరు & డైరెక్టర్ MA&UD డిపార్ట్మెంట్ వారు లేఖలో పేర్కొన్న పై షరతులకు లోబడి మునిసిపల్ కార్పొరేషన్ చట్టము 1955 లోని సెక్షన్ 148(3) మేరకు వాణిజ్య సముదాయములను మరియు కార్యాలయములు మినహా ఇందిరా గాంధీ విజయవాడ నగరపాలక సంస్థ స్టేడియము ను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (SAAP) వారికి బదలాయించుటకు మరియు ప్రభుత్వము వారికి Proposals పంపుటకు గాను ఆఫీసు వారి సూచనను విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.స్పోర్ట్స్20 /2025)

184/608- విజయవాడ నగర పాలక సంస్థ కృష్ణలంక ప్రాంతంలో వారధి నుండి మెట్ల బజార్ వరకు 1100 మీటర్ల పొడవున రిటైనింగ్ వాల్ ఫేజ్- 3 నిర్మాణాన్ని నీటి పారుదల శాఖ పూర్తి చేసింది. రిటైనింగ్ వాల్ నిర్మాణం ముందు కృష్ణా నది ఒడ్డున ఉన్న ఇళ్ళ నుండి వాడుక నీటిని నదిలోకి విడుదల చేసేవారు, రిటైనింగ్ వాల్ నిర్మాణం తర్వాత బ్యాక్ఫిలింగ్ చేసిన ఇసుక వలన వాడుక నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ఇళ్ళ మధ్య వాడుక నీరు నిలిచిపోతుంది, దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుచున్నది.

కావున డ్రెయిన్ నిర్మాణం చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఉన్నత అధికారులు, డ్రెయిన్ నిర్మించాలని ఆదేశించియున్నారు. ఈ మేరకు డ్రెయిన్ నిర్మాణమునకు అంచనాలు తయారుచేసి వివరములు ఈ క్రింది పట్టికలో పొందుపరచటమైనది.

| Sl.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing RCC Drain from Varadhi to Metla bazar along Retaining wall in Krishnalanka area Work division III. | 103.00 |
| | **Total** | **103.00** |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ.1,03,00,000/- తో విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E-4 - 104280/2025)

185/609- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న తూర్పు నియోజకవర్గము లో బందరు కాలువ ఒడ్డున 9 మరియు 19వ డివిజన్ లను కలుపుతూ స్కూ బ్రిడ్జ్ క్రింద అండర్ పాస్ కలదు ప్రజలు తమ దినచర్యలో భాగముగా రాకపోకలకు ఎక్కువగా ఈ మార్గమును ఉపయోగించుచున్నారు.

బందరు కాలువ పూర్తిస్థాయిలో ప్రవహించే సమయంలో నీరు అండర్ పాస్ లోకి ప్రవేశించి రోడ్డు మునిగి పోవడం వలన రోడ్డు కోతకు గురై ఆ మార్గంలో రోజు తిరిగే ప్రజలకు మరియు రాకపోకలకు అంతరాయం కలుగుచున్నది. దీనిపై ఆ మార్గము నుండి ప్రయాణించే ప్రజలు మరియు ప్రజాప్రతినిధుల నుండి సదరు రోడ్డును వేయవలసినది గా విన్నపములు వచ్చియున్నవి.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బందరు కాలువ స్కూ బ్రిడ్జ్ క్రింద గల అండర్ పాస్ ప్రక్కన దగ్గర రక్షిత గోడ నిర్మాణము నకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Div. No. | Name of the work | Est.Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 9 | Construction of Rcc Retaining Wall from Existing houses to Extension Outfall Drain below Skew bridge under pass in 9th division | 94.00 |
| Total | | | 94.00 |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ. 94,00,000/- తో విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.EE-4 - 104283/2025)

186/610- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో ఉన్న 7వ డివిజన్ మొగల్రాజ పురం కొండ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు 8 వ డివిజన్ నందు గల జమ్మిచెట్టు సర్కిల్ గుండా సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ రోడ్డు , టిక్కిల్ రోడ్డు గుండా ప్రవహించి స్వీట్ మ్యాజిక్ వద్ద బందరు రోడ్డు కల్వర్టు దాటి బందరు కాలువ నందు కలుస్తుంది. అయితే ఈ డ్రెయిన్ ఎక్కువ దూరము ప్రవహించుచున్నందున డ్రైన్ పై ప్రవాహపు ఒత్తిడి పెరిగి చిన్నపాటి వర్షానికే ఈ నీరు అధికమై జమ్మిచెట్టు రోడ్డు, సిద్ధార్థ స్కూల్ రోడ్డు, మదర్ థెరీసా జంక్షన్, టిక్కిల్ రోడ్డు మరియు అడ్డరోడ్డులు అయిన రఘురాం వీధి, రెవెన్యూ కాలనీ పార్క్ రోడ్డు, కాంధారి రోడ్డు, కోనేరు లక్ష్మయ్య వీధి ముంపుకు గురికావటం జరుగుచున్నది. దీని వలన నివాసితులు మరియు వాహన దారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు . దీనికి పరిష్కారం గా జమ్మిచెట్టు నుండి PVP మాల్ వరకు, అనగా PVP mall రోడ్డు నందు పశ్చిమం వైపు మేజర్ డ్రైను నిర్మించి బందరు రోడ్డు దాటి నీరు వెళ్ళేందుకు వెసులుబాటు గా క్రాస్ కల్వర్టు నిర్మించి అవతలి వైపు గల వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు లో ఉన్న డ్రైను కు జత చేసినచో వర్షాకాలం లో ఎలాంటి ముంపు ఉండదు అని క్షేత్ర పరిశీలనలో స్థానిక కార్పొరేటర్ గారితో కలిసి V.M.C. C.E గారు పరిశీలించి, అంచనాలు తయారు చేసి కౌన్సిల్ వారి ముందు ఉంచవలసినదిగా ఆదేశించినారు.

కావున సదరు ఉన్నతాధికారుల ఆదేశానుసారం Storm వాటర్ డ్రైన్ ను నిర్మించు పనికి SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.132.48 లక్షలు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Strom Water Drain in PVP Mall Road from Jammi Chettu Center to Chennupati Petrol Bunk in 7th,8th and 19th Divisions (పొడవు = 648.00 ,vent -0.75 ) | 132.48 |
| | మొత్తము | 132.48 |

సదరు ఖర్చును అనగా రూ.132.48 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(RC.E.4 -104284/2025)

187/611- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 4వ డివిజన్ లోని భారతి నగర్ కాలనీ లో తిమ్మరసు రోడ్డు సమీప రోడ్ల కన్నా పల్లము గా వుండుట వలన వర్షాల సమయంలో నీరు నిలువ వుండి పాదచారులకు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. కనుక ప్రస్తుత రోడ్డుకు తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల ఆవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన 4 వ డివిజన్ లోని భారతీ నగర్ కాలనీ లో తిమ్మరసు రోడ్ తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing BT Road with hot mix process to Timmarasu Veedhi in 4th Division. | 91,66,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.91,66,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e-ప్రొక్యుర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.
(Rc.E4/104142/2025)

188/612- విజయవాడ నగరపాలక సంస్థ 16వ డివిజన్‌లోని కోరా వారి వీధిలో 15 అడుగుల వెడల్పుగల చిన్న రోడ్డు గుండా వెళ్ళే మురుగునీటి ట్రంక్ ప్రధాన లైన్‌ను 2009లో వేయుట జరిగినది. ఈ పైపులైను నేలపై నుంచి 16 అడుగుల దిగువన ఉంది. ఈ ప్రాంతంలో ప్రస్తుతము బహుళ అంతస్తుల భవనములు మరియు గృహాల నిర్మాణం విపరీతంగా పెరగడం వలన వాడుక సమయములో ఎక్కువ ప్రవాహపు వత్తిడిని కలిగియున్నది. దీని ఫలితముగా తరచుగా పైప్‌లైన్ పగుళ్లు ఏర్పడుచున్నవి. రోడ్డు వెడల్పు తక్కువగా ఉన్నందున పైపులు పగిలినప్పుడు ట్రంక్ లైన్‌లను మరమ్మత్తు చేయడం ఇబ్బంది కలుగుచున్నది. శాశ్వత బహుళ అంతస్తుల పునాదులు 12 అడుగులు లోతులో ఉన్నందున, 18 అడుగుల లోపల ఉన్న పైపులైన్లు రిపేర్లు చేయవలసి వచ్చినపుడు భవనముల పునాదులు కూలి పోయే ప్రమాదము ఏర్పడుచున్నది.

పైన తెలిపిన పరిస్థితులలో, కోరా వారి వీధిలో దెబ్బతిన్న ట్రంకు లైనును రైడర్ లైన్ ద్వారా 7 అడుగుల లోతులో ఒక మాన్ హోల్ నుంచి ఇంకొక మాన్ హోల్ కలపటం జరిగినది. దీని వలన మొత్తం 17మరియు 18వ డివిజన్లలో తరచుగా డ్రైనే జి మాన్ హోల్స్ పొంగి నివాసితులకు తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది. మాన్ హోల్స్ పూడిపోయి రోజూ వారి నిర్వహణ చేసినను కొన్ని ప్రదేశములలో మాన్ హోల్స్ పొంగి ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నది.

సమస్యకు పరిష్కారం కోరుతూ ప్రజా ప్రతినిధుల నుండి అనేక ప్రతిపాదనలు అందాయి. సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యనిర్వాహక అధికారి మరియు ఉన్నతాధికారులు కూడా ఆదేశించియున్నారు.ఈ UGD ఓవర్‌ఫ్లో సమస్యలను అధిగమించడానికి, బాలాజీ నగర్‌లో డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌ను నిర్మించాల్సిన అవసరం ఉంది.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌ను మరియు పైపు లైన్స్ వేయవలసియున్నది. ఈ మేరకు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌ను మరియు పైపు లైన్స్ నిర్మాణమునకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing UGD pipeline and Sump cum Pump house near Balaji nagar toilets 16th division. | 193.00 |
| | Total | 193.00 |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ. 1,93,00,000/- తో విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.EE-4 - 104279/2025)

189/613- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న JAMAC గృహాల సముదాయం APIIC – IALA జవహర్ ఆటో నగర్, విజయవాడ వారి పరిధి లోకి వస్తుంది. JAMAC గృహాల సముదాయం యాజమానుల అసోసియేషన్ వారు కమిషనర్ APIIC – IALA జవహర్ ఆటోనగర్, విజయవాడ వారికి వారి 485 ఇళ్లకు సుమారుగా 2500 మంది జనాభా ఉన్న దానికి మంచి నీరు ఇవ్వవలసినదిగా ది.28.11.2024 లేఖ ద్వారా కోరియున్నారు.

ప్రస్తుతం JAMAC గృహాల సముదాయం బోర్ వెల్స్ ద్వారా నీరు వాడుచున్నారు. బోర్ వెల్స్ నీరు పరీక్షించగా నీటిలో రసాయనాలు IS 10500-2012 కోడ్ లో ఉండవలిసిన మోతాదు కన్నా ఎక్కువగా ఉన్నవి.దాని వల్ల అక్కడ నివాసం ఉన్న వారికి ఆరోగ్య సమస్యలు వచ్చుచున్నవి.ఆ కారణముగా వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు మంచి నీరు ఇవ్వవలసినదిగా కోరియున్నారు. అక్కడ నివసించు వారు మధ్య తరగతి వారు నివశించుటవలన తమ అపార్టుమెంట్ పక్కన ఉన్న కాలనీ లకు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఏ విధముగా నీటి పన్ను విధించుచున్నారో, అదే విధముగా తమకు కూడా నీటి పన్ను విధించి త్వరగా మంచి నీటి సరఫరా చేయవలసినదిగా కోరియున్నారు.

కమిషనర్ APIIC – IALA జవహర్ ఆటోనగర్, విజయవాడ వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి లెటర్ ద్వారా JAMAC గృహాల సముదాయం కి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు నీరు అందించవలసినదిగా కోరి యున్నారు.

APIIC – IALA (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) 2003 లో నోటిఫికేషన్ ద్వారా కొన్ని హక్కులు కల్పిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా నోటీఫై చేయడం జరిగినది. JAMAC గృహాల సముదాయం 11 వ డివిజన్ లో భాగంగా వున్నది.

JAMAC గృహాల సముదాయమునకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా త్రాగు నీరు అందించుటకుగాను ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి వారు Memo No.2669993/BUD.1/2025, తేది.11.01.2024 ద్వారా వారి ఆమోదం తెలియపరచుచు కౌన్సిల్ వారి అనుమతితో Go.Ms.No.159-dt.17.5.2018 ప్రకారం పన్ను విధానమును స్థిరీకరించవలసినదిగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారిని ఆదేశించియున్నారు.

కావున ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ వారి మెమో అనుసరించి JAMAC గృహాల సముదాయానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయుటకు ఆమోదము కొరకు ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.EE-3/102597/2018)

190/614- విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో 64 శానిటరీ డివిజన్లు, 6 మలేరియా డివిజన్లు, VAS SECTION నందు పారిశుధ్య విధుల నిర్వహణ కొరకు మరియు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరురోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లైఓవర్స్ను 24 X 7 వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకుగాను 3454 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లను మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ పూల్స్, వి.యం.సి హాస్పిటల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ వారి బంగ్లాలలో వాచ్ మెన్ లు 24 మందికి మొత్తము ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ (APCOS) ద్వారా నియమితులైన 3478 (3454 + 24) మందిని ప్రతి సంవత్సరం కౌన్సిలు తీర్మానము అనుసరించి ఒక సంవత్సరం పాటు కొనసాగించడం జరుగుచున్నది. గత సంవత్సరము కౌన్సిలు తీర్మానము నెం.MC/2023-24/515, తేది.30-01-2024 ప్రకారము వారి యొక్క సేవలను ఒక సంవత్సరము పాటు అనగా ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు పొడిగించడం జరిగినది. APCOS ద్వారా ప్రజారోగ్య విభాగము నందు నియమితులైన 3478 మంది ఔట్ సోర్సింగ్ వర్కర్ల కాలపరిమితి 31-03-2025 తో ముగియుచున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.36, తేది.01-03-2024 ప్రకారము, పారిశుధ్య విధులు నిర్వహించు APCOS పబ్లిక్ హెల్త్ వర్కర్లను Clean Environment వర్కర్లుగా వారి హోదా ను మార్పు చేయడంతో పాటు సదరు G.O. నందు Catergory-II లో చూపబడిన పబ్లిక్ హెల్త్ వర్కర్లు (Clean Environment) కు వేతనములను నెలకు రూ.15,000/- నుండి రూ.21,000/-నకు పెంపుదలచేసియున్నారు. సదరు G.O. ప్రకారం విజయవాడ నగర పాలక సంస్థ, ప్రజారోగ్య శాఖ నందు పనిచేయుచున్న 3454 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లు (Clean Environment)కు ది.01-04-2024 నుండి నెలకు రూ.21,000/-కు చొప్పున చెల్లించడం జరుగుచున్నది. మరియు ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ పూల్స్, వి.యం.సి హాస్పిటల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ వారి బంగ్లాలలో వాచ్ మెన్ లుగా పనిచేయుచున్న 24 మందికి వేతనము నెలకు రూ.15,000/- చొప్పున చెల్లించడం జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ APCOS ద్వారా నియామకము చేయబడిన 3454 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు (Clean Environment Workers) మరియు వాచ్ మెన్ లు 24 మందికి APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI-3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3454 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు (Clean Environment Workers) మరియు వాచ్ మెన్ లు 24 మందికి కాల పరిమితి మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు పారిశుధ్య విధులను నిర్వహించుటకు మరియు వాచ్ మెన్ విధులను నిర్వహించుటకు కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.145 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి సదరు వేతనములను చెల్లించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F15-101773/2023, E-30681)

191/615- గౌరవ కమీషనర్ మరియు డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారు ది.21.11.2024 న వారి మెమో నెం.4561427/2021/Q1 ప్రకారం, నగరపాలక సంస్థ యందు నీటి సరఫరా, చెత్త నియంత్రణ మరియు పరిశుభ్రత నిమిత్తము కేటాయించిన 15వ ఆర్థిక కమిషన్ గ్రాంట్ ను 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 60,01,00.000.00కు ADPని ప్రతిపాదించారని మరియు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ 63,60,00,000.00కు ADPని మురుగునీటి పారుదల & నీటి పారుదల నిర్వహణ, నీటి సరఫరా, నీటి వనరుల పునరుద్ధరణ, SWM విభాగాలు వంటి వివిధ రంగాలకు సమర్పించారని తెలియపరచడమైనది. తదుపరి పరిశీలించిన తరువాత సర్దుబాటు నిమిత్తము మిగిలిన 15వ ఆర్థిక కమిషన్ టైడ్ గ్రాంట్ కింద ADPని సమర్పించవలసినదిగా కోరినారు.

2022-23 & 2023-24 సంవత్సరాలకు వరుసగా 15వ ఆర్థిక కమిషన్ టైడ్ గ్రాంట్ కింద నీటి సరఫరా, పారిశుధ్యం & SWM రంగానికి రూ.8,69,71,206/- & రూ.7,22,18,774/- బ్యాలెన్స్ మొత్తానికి ADP సమర్పించాలని కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు.

2022-23 సంవత్సరాలకు వరుసగా 15వ ఆర్థిక సంఘం టైడ్ గ్రాంట్ కింద నీటి సరఫరా, పారిశుధ్యం & SWM రంగానికి సంబంధించి సమర్పించబడిన ప్రతిపాదనలు క్రింది పట్టికలో పేర్కొనబడ్డాయి.

| S.No. | Name of the work | Qty | Estimated Amount (in Rs.) |
|---|---|---|---|
| 1 | Supply and Delivery of 36 HP & above capacity Tractor with Trailer of 5 Ton Capacity for sanitation purpose (i.e collection of Garbage, Tree Branches, Silt and Debris) to Vijayawada Municipal Corporation - 12 Nos. | 12 | 1,55,91,206.00 |
| 2 | Supply and Delivery of Box Tippers to Vijayawada Municipal Corporation - 15 nos. | 15 | 1,75,80,000.00 |
| 3 | Supply and delivery of Nalaman with 3 cubic hopper capacity for desilting and cleaning of municipal open drains in Vijayawada municipal corporation - 4 Nos. | 4 | 1,77,00,000.00 |
| 4 | Supply and Delivery of Vehicle Mounted Vaccum Assisted Road Sweeper Machine BS-VI of 1.0Cum and Above Capacity for Removing Dust at Divider and Road margins in Vijayawada Municipal Corpration - 3 Nos. | 3 | 1,39,00,000.00 |
| 5 | Supply and Delivery of 74 HP & above capacity Backhoe loaders for Sanitation purpose (i.e, Lifting of Garbage, Silt, debris) to Vijayawada Municipal Corporation - 5 Nos. | 5 | 2,22,00,000.00 |
| | Total | | 8,69,71,206.00 |

పైన పేర్కొన్న పనులు చేపట్టడానికి వార్షిక అభివృద్ధి ప్రణాళిక ఆమోదం కోసం పైన పేర్కొన్న ప్రతిపాదనను ఇంజనీర్-ఇన్-చీఫ్ (PH) ద్వారా కమిషనర్ & మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు సమర్పించవలసియున్నది.

కావున నీటి సరఫరా, పారిశుధ్యం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కోసం పొందుపరచిన పనులకు గానూ పరిపాలన కోరుతూ మరియు కౌన్సిల్ యొక్క అనుమతి కొరకు కమిషనర్ & మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు సమర్పించడానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ముందు రూ.8,69,71,206.00/- విలువైన వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) ను వ్రాసిన ప్రియంబులును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.V1- 104392 /2025)

192/616- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 40వ డివిజన్ లారీస్టాండ్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు రూ.330.00 లక్షలతో అంచనాలు తయారు చేయగా 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd Instalment) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ శ్రీ విఘ్నేశ్వర కన్స్ట్రక్షన్, రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ ఫైల్ నెం.ఆర్.సి.ఇ6-113939/2021 ద్వారా ది.26.04.2022 న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది మరియు పని పూర్తి అయినది.

సదరు పనికి అంచానాలు 12% GST తో తయారు చేయగా రూ.330.00 లక్షలుగా అంచనా విలువలు వచ్చినది. కానీ ది.18.07.2022 నుండి ఆ తరువాత నుండి చేపట్టు పనులకు G.O. MS No.196, Dt.23.09.2022 of Finance (FMU-WR.I) ప్రకారం GST 12% నుండి 18% మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వటం జరిగినది. అందువలన పైన తెలిపిన G.O. ను అనుసరించి పని జరుగుచున్న సమయంలో వర్కింగ్ ఎస్టిమేట్ అనుసరించి అంచనా మొత్తము రూ.362.00 లక్షలకు గాను అదనము గా వచ్చిన రూ.32.00 లక్షలను 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd ఇంస్టాల్మేంట్) గ్రాంట్ కు బదులు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను CR.No.MC/2023/2024/76, తేది.31.07.2023 నాడు కౌన్సిల్ వారి ద్వారా ఆమోదము పొందుట జరిగినది. ఆ తరువాత పని పూర్తి చేసిన పిదప తయారు చేసిన తుది అంచనాల ప్రకారం 18% GST, సీనరేజ్ చార్జీలు (DMF) మార్పు వలన మరియు టెండర్ ఎక్సెస్ 4.95% వలన మొత్తము రూ.365.00 లక్షలుగా వచ్చుచున్నది.

| Sl.No. | Name of Work | Original Estimated Cost Sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Revised Work Slip Sanctioned video CR No. 76,dt.31.07.2023 (Amount in Lakhs) | Balance Amount Required (Amount in Lakhs) |
|---|---|---|---|---|
| 1 | విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 40వ డివిజన్ లారీస్టాండ్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్. | 330.00 | 32.0 | 03.00 |

కావున ఉన్నతాధికారుల సూచనల మేరకు 40వ డివిజన్ లారీస్టాండ్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు గల పనిలో GST 12% నుండి 18% పెంచుట మరియు టెండర్ ఎక్సెస్ 4.95% వలన, G.O.Ms.No.37 సీనరేజి ఛార్జీస్ అధికం అగుట వలన మరియు G.O.Ms.No.62, dt.15-03-2024 ననుసరించి ప్రైస్ అడ్జస్మెంటు అగ్రిమెంటు క్లాజు – 46 ప్రకారము పేజి నెం.27 of Agt No. CE-03/2022-23, Dt.11.08.2022 వచ్చిన అదనపు మొత్తము రూ.3.00 లక్షలను 15వ ఫైనాన్సు (1st & 2nd Instalment) గ్రాంట్ కు బదులు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు కౌన్సిల్ వారి అమోదముకు లోబడి ముందుగా మేయరు గారు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E6-113939/2021)

193/617- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 39వ డివిజన్ లోని కుమ్మరిపాలెం సెంటర్ నందు DSMC హై స్కూల్ భవన నిర్మాణ పనులు నాడు నేడు నిధుల కొరత వలన Plinth beam వరకు జరిగి ఆగిపోయింది. గౌరవ పశ్చిమ నియోజక వర్గ MLA గారు వార్డు పర్యటనలో సదరు DSMC హై స్కూల్ భవన నిర్మాణమును పూర్తి చేసి వినియోగం లోకి తీసుకురావటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించియున్నారు. గౌరవ 39వ డివిజన్ కార్పొరేటర్ వారు కూడా సదరు DSMC హై స్కూల్ భవన నిర్మాణమును పూర్తి చేయవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారం సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారముగా రూ.1,99,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 39వ డివిజన్ లోని కుమ్మరిపాలెం సెంటర్ (విద్యాధరపురం) నందు DSMC హై స్కూల్ భవన నిర్మాణము పూర్తి చేయుట | 199.00 |
| | మొత్తము | 199.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.1,99,00,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(E6-104605/2025)

194/618- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 41వ డివిజన్ దర్గా ప్లాట్స్ నందు గల 30 అడుగుల కచ్చా రోడ్డును బి.టి రోడ్ గా నిర్మించవలసినదిగా గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ .74,00,000/- లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ దర్గా ప్లాట్స్ నందు 30 అడగుల కచ్చా రోడ్డు ను బి.టి రోడ్ నిర్మించుట రోడ్డు పొడవు : 540.00mt.<br>వెడల్పు : 5.00mt | 74.00 |
| | మొత్తము | 74.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ .74,00,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది. (E6-104587/2025)

195/619- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని స్వాతి సెంటర్ జంక్షన్ నుండి చర్చి సెంటర్ జంక్షన్ వరకు ఉన్న రోడ్డుకు గతుకులు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నందున్న గౌరవ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు వారు బి.టి రోడ్ కు బి.సి కరెక్షన్ లేయర్ వేయవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.1,30,00,000/- లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | సర్కిల్ 1-పరిధిలోని స్వాతి సెంటర్ నుండి చర్చి సెంటర్ వరకు మరియు శివాలయం నుండి స్వాతి సెంటర్ ఉన్న రోడ్డు కు బి.సి కరెక్షన్ లేయర్ ఏర్పాటు చేయుట. | 130.00 |
| | మొత్తము | 130.00 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.1,30,00,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(E6-104594/2025)

196/620- C.R.No.MC/2024-2025/118, dt.10-07-2024 కౌన్సిల్ వారి రిమార్కులు ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 50వ డివిజన్ నందు గల షేక్ రాజా హాస్పటల్ లో టాయిలెట్స్, ఫ్లోరింగ్, అల్యూమినియం పార్టిషన్ మరియు సీలింగ్ మొదలగు పనులకు 10.00 లక్షలతో అంచనాలు తయారు చేయగా సి.యం.డి.ఎఫ్ (CMDF) గ్రాంటు నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా M/s. సిగురో సొల్యూషన్స్,

రిజిష్టర్ కాంట్రాక్టర్ కు ఫైల్ నెం.Rc.E6-117632/2022 ద్వారా ది.05-11-2022న వర్కు ఆర్డరు ఇవ్వడము జరిగినది.

సదరు కాంట్రాక్టర్ సి.డి.యం.ఎఫ్. (CDMF) గ్రాంట్ లోనే పనిని ప్రారంభించి డిసెంబర్ 2022 నాటికి పూర్తి చేసియున్నారు. కానీ సి.యం.డి.ఎఫ్ (CMDF) రూ.9,62,012.43 విడుదల చేయలేదు మరియు ది.31-01-2024వ తేదీన కాంట్రాక్టర్లు సమావేశంలో కమీషనర్ గారు సి.యం.డి.ఎఫ్ (CMDF) గ్రాంటు నందు నిధులు లేని కారణం చేత సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ఆదేశములు ఇవ్వడం జరిగినది మరియు హై కోర్ట్ ఆర్డర్ ప్రకారం సదరు కాంట్రాకర్ కు పనికి సబంధించి అన్ని ఫార్మాలిటీస్ ని పూర్తి చేసి 2 నెలలలో డబ్బు చెల్లించవలసినదిగా తీర్పు ఇవ్వడం జరిగినది. కావున సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచటమైనది.
(Rc.E6-117632/2022)

197/621- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ నందు, న్యూ రాజరాజేశ్వరీ పేట లోని పురుగుల ఆంజనేయస్వామి గుడి ఏరియా ఇటీవల అభివృద్ధి అయినందున రోడ్లు పూర్తిగా ఏర్పాటు కాలేదు. దాని వలన సదరు ప్రాంతంలోని ప్రజలు వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని, సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోనవలసినదిగా కోరియున్నారు. సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.98.47 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Bt Road With Hot Mix Process to Internal Roads Near Purugula Anjaneya swamy Temple Area in New RR Peta 57th Division. | 98.47 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-103846/2025)

198/622- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట లోని అరుణోదయనగర్ నందు ఉన్న 800mm dia పంపింగ్ మెయిన్ లైన్ పూర్తిగా పాడై లీక్ అవుతూ ఉండుట వలన త్రాగు నీరు వృధా అవటం మరియు న్యూ రాజరాజేస్వరీపేట లోని టైల్ ఎండ్ ప్రాంతాల వరకు పూర్తి స్థాయిలో త్రాగు నీరు అందించలేకపోవడం జరుగుచున్నది. కావున సదరు పాడైన 800mm dia పంపింగ్ మెయిన్ లైన్ ను మార్చి కొత్త 800mm డయా పంపింగ్ మెయిన్ లైన్ వేయవలసిన అవసరం ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.129.90 లక్షలకు ఖర్చు అంచనా చేయబడినది.

| Sl. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of RCC Foot Bridge for Shifting of 800mm dia water supplying pumping main with 800mm dia DI K9 Pipe line from Arunodayanagar Sundramma Dibba to Singhnagar Flyover including Budameru Canal Crossing. | 129.90 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.101741/2025)

199/623- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట లోని అరుణోదయ నగర్ నందు ఉన్న 800mm dia పంపింగ్ మెయిన్ లైన్ పూర్తిగా పాడై లీక్ అవుతూ ఉండుట వలన త్రాగు నీరు వృధా అవటం మరియు న్యూ రాజరాజేశ్వరీ పేట లోని టైల్ ఎండ్ ప్రాంతాల వరకు పూర్తి స్థాయి లో త్రాగు నీరు అందించలేక పోవటం జరుగుచున్నది. కావున సదరు పాడైన 800mm dia పంపింగ్ మెయిన్ లైన్ ను మార్చి కొత్త 800mm dia పంపింగ్ మెయిన్ లైన్ వేయవలసిన అవసరం ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ 186.50 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| వరుస నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలు ) |
|---|---|---|
| 1 | Shifting of 800mm dia water supply pumping main with 800mm dia DI K9 Pipe Line from Arunodaya Nagar Sundaramma Dibba to Singh Nagar Flyover including Budameru Canal Crossing. | 186.50 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరుకొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.101740/2025)

200/624- విజయవాడ నగరపాలక సంస్థ – BRTS రోడ్డు అత్యంత ప్రధాన రహదారి అయినందున నిరంతరం రద్దీగా ఉండే రోడ్డు కావున సదరు రోడ్డులో గల ఫుట్ పాత్ టైల్స్ మరియు సెంట్రల్ డివైడర్ పెయింటింగ్స్ పాడయినందున ప్రయాణికులకు మరియు పాదచారులకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు BRTS రోడ్డుకు ఫుట్ పాత్ మరమ్మత్తులు మరియు సెంట్రల్ డివైడర్ కు పెయింటింగ్స్ వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం BRTS రోడ్డుకు ఫుట్ పాత్ మరమ్మత్తులు మరియు సెంట్రల్ డివైడర్ కు పెయింటింగ్స్ వేయుట కొరకు రూ.98.06 లక్షలతో అంచనాలను తయారుచేయడమైనది.

| Sl. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Footpath repairs and Paintings to Central Median for BRTS road from Meesala Rajarao Bridge to Padavalarevu Junction in Works Division-II | 98.06 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-103653/2025)

201/625- విజయవాడ నగరపాలక సంస్థ – ఏలూరు రోడ్డులో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ రైవస్ కాలువలో కలవడానికి విద్యుత్ సౌధ వద్ద RCC పైపులతో డ్రెయిన్ అవుట్ లెట్ వేసి ఉన్నది కాని సదరు డ్రెయిన్ మీద ఇళ్ళు కట్టబడుట చేత డ్రెయిన్ సిల్టు తీయుటకు వీలులేనందున డ్రెయిన్ మూసుకుపోవడం చేత చిన్నపాటి వర్షం వచ్చిన నీరు ఏలూరు రోడ్డు మీద మరియు విద్యుత్ సౌధ లో నిలిచిపోవడం వలన ఏలూరు రోడ్డులో ప్రయాణికులకు మరియు విద్యుత్ సౌధ వారికి ఇబ్బందికరంగా ఉన్నందున సదరు అవుట్ ఫాల్ డ్రెయిన్ కు బాక్స్ కల్వర్టు నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం విద్యుత్ సౌధ వద్ద ఏలూరు రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ కు బాక్స్ కల్వర్టు నిర్మించుటకొరకు రూ.75.90 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of precast Box Culvert across Eluru road at Vidhyuth Soudha in Gunadala, 1st Divison in Works Divisoin-II | 75.90 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-103650/2025)

202/626- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 29వ డివిజన్ మధురానగర్ ప్రాంతంలో 50 Cr. గ్రాంట్ నందు RUB నిర్మాణం చేపట్టడం జరిగింది కాని సదరు గ్రాంట్ నందు నిధుల కొరత వలన సదరు RUB కి సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టబడలేనందునRUB నందు ట్రాఫిక్ పెరిగిపోవడం వలన ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున సదరు మధురానగర్ RUB కి ఇరువైపులాసర్వీస్ రోడ్లులు వేయవలసినఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.61.95 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Roads with Hotmix process to RUB Service roads in Madhurangar area in 29th Division in Works Division-II**.** | 61.95 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-103655/2025)

203/627- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 63వ డివిజన్ నందు, ఉడా కాలనీ LIG-I ప్రాంతంలో తారు రోడ్లు షుమారు 20 సం.ల క్రితం వేయబడినవి. సదరు ప్రాంతంలో మెయిన్ రోడ్లు మరియు క్రాస్ రోడ్లు ఇటీవల వరదలు మరియు వానల వలన బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.124.86 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC Road to LIG–1 3rd Line and Internal Cross roads at LIG-I, UDA Colony in 63rd division. | 124.86 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-119288/2024)

204/628- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 28వ డివిజన్ లో గల శ్రీనగర్ కాలనీ 4వ రోడ్డు మరియు 5వ రోడ్డు లోతట్టుగా ఉండుట చేత చిన్నపాటి వర్షం వచ్చిన నీరు రోడ్డుమీద నిలిచి ప్రయాణీకులకు మరియు స్థానికులకు చాలా ఇబ్బందికరంగా ఉండుట చేత మరియు రోడ్డు గుంటలు పడి పాడైపోయినందున శ్రీనగర్ కాలనీ 4వ రోడ్డు మరియు 5వ రోడ్డుకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం శ్రీనగర్ కాలనీ 4వ రోడ్డు మరియు 5వ రోడ్డుకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయుట కొరకు రూ.67.49 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Upgradation of damaged low-lying CC Roads to Srinagar Colony 4th lane and 5th lane in 28th Division in Works Division-II. | 67.49 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధులు నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(E11-119313/2024)

205/629- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 63వ డివిజన్ నందు ఉడా కాలనీ కట్ట నుండి రాజీవ్ నగర్ వరకు గల మెయిన్ రోడ్డు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ ప్రాంతములో తారు రోడ్లు షుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి. ఈ మధ్య కురిసిన వర్షముల వలన, వరదల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంటలు పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.119.62 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Provding BT Road with Hot mix process to UDA Colony main road from Katta road to Rajiv nagar main road in 63rd division. | 119.62 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.119285/2024)

206/630- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ నందు రాజీవ్ నగర్ కట్ట నుండి కండ్రిక వరకు గల మెయిన్ రోడ్డు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించియున్నారు. ఈ ప్రాంతములో తారు రోడ్లు షుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి. ఈ మధ్య కురిసిన వర్షముల వలన, వరదల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంటలు పడి పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.150.87 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Provding BT Road with Hot mix process to UDA Colony main road from Rajiv nagar main road to Kandrika main road in 64th division. | 150.87 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.119289/2024)

207/631- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 33వ డివిజన్ లో గల వ్యాకరణం వారి వీధి, ఒగిరాల వారి వీధి మరియు రామమందిరం వీధి (G.S రాజు రోడ్ నుండి NRP రోడ్ వరకు) రోడ్లు లలో లోతట్టుగా ఉండుట చేత చిన్నపాటి వర్షం వచ్చిన నీరు రోడ్డుమీద నిలిచి ప్రయాణీకులకు మరియు స్థానికులకు చాలా ఇబ్బందికరంగా ఉండుట చేత మరియు రోడ్లు గుంటలు పడి పాడైపోయినందున వ్యాకరణం వారి వీధి, ఒగిరాల వారి వీధి మరియు రామమందిరం వీధి (G.S రాజు రోడ్ నుండి NRP రోడ్ వరకు) రోడ్లులకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం వ్యాకరణం వారి వీధి, ఒగిరాల వారి వీధి మరియు రామమందిరం వీధి (G.S రాజు రోడ్ నుండి NRP రోడ్ వరకు) రోడ్లులకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయుట కొరకు రూ.54.45లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Upgradation of CC road for Vyakaranam street, Ogirala Street and Rama mandiram street between GS Raju road and NRP road in Satyanarayanapuram 33rd division. | 54.45 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-119270/2024)

208/632- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 33 వ డివిజన్ లో గల సత్యనారాయణపురం కొమ్ము వారి వీధి, పాపరాజు వీధి మరియు కావూరి వారి వీధి రోడ్లకు ఇరువైపులా పేవర్ బ్లాకులు వేయవలసినదిగా గౌరవ విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు కోరడమైనది మరియు 33వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన ది. 19.11.2024న జరిగిన రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల స్పెషల్ కమిటీ సమావేశంలో C.R.No.9/114 & 26/131 కౌన్సిల్ వారి ప్రతిపాదన ఆమోదము తీర్మానించినారు.

సత్యనారాయణపురం కొమ్ము వారి వీధి, పాపరాజు వీధి మరియు కావూరి వారి వీధి రోడ్లకు గల షోల్డర్ లు వెడల్పుగా ఉండుటవలన భవిష్యత్తులో రోడ్డు ఆక్రమణలకు గురికాకుండా కాపాడుటకు రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాకులు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

అందువలన సదరు ఏరియా ల నందు పెవర్ బ్లాక్స్ తో వేయుటకు, సదరు పనికి గాను SSR 2024-25 ప్రకారము అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing paver blocks to Kommuvari street, Paparaju street & Kavuri vari street in Satyanarayanapuram 33rd division. | 55.94 |
| | Total | 55.94 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయము రూ: 55.94 లక్షలు వి.యం.సి. సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారికి ప్రియాంబులు ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-119269/2024)

209/633- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 61వ డివిజన్ లో గల దేవినేని గాంధీ పురం నందు గల YSR పార్క్ మెయిన్ రోడ్డు మరియు అంతర్గత రోడ్లు ఇటీవల వచ్చిన ఆకస్మిక బుడమేరు వరదల కారణముగా గుంటలు పడి పాడైపోయినందున ప్రయాణీకులకు మరియు స్థానికులకు చాలా ఇబ్బందికరంగా ఉండుట చేత దేవినేని గాంధీ పురం నందు గల YSR పార్క్ మెయిన్ రోడ్డు మరియు అంతర్గత రోడ్డులకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం 61వ డివిజన్ లో దేవినేని గాంధీ పురం ప్రధాన రహదారి (వైస్సార్ పార్క్ రోడ్) & దేవినేని గాంధీ పురం వరకు క్రాస్ రోడ్డులకు సి సి రోడ్డు అప్ గ్రేడేషన్ చేయుట కొరకు రూ.127.00 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Providing CC Roads to Devineni Gandhi Puram Main Road(YSR Park Road) & Cross Roads at Devineni Gandhi Puram in 61st Division. | 127.00 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-119307/2024)

210/634- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 63వ డివిజన్ నందు ఉడా కాలనీ EWS మరియు LIG నందు ప్రాంతంలో తారు రోడ్లు షుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి. సదరు ప్రాంతంలో మెయిన్ రోడ్లు మరియు క్రాస్ రోడ్లు ఇటీవల వరదలు మరియు వానలు వలన బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.107.90 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC Road to Cross roads to EWS 6th line and LIG – 16th line & Cross roads at UDA Colony in 63rd division. | 107.90 |

పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.119297/2024)

211/635- విజయవాడ నగరపాలక సంస్థ 1వ డివిజన్ గుణదల ప్రాంతంలో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ కచ్చా డ్రెయిన్ అయినందున నీటి ప్రవాహం వలన డ్రెయిన్ మట్టితో పూడుకుపోవడం చేత చుట్టు ప్రక్కన గల ప్రాంతాలు నీట మునిగిపోవడం జరుగుచున్నది. సదరు డ్రెయిన్ నిర్మాణాన్ని L&T వారు చేపట్టుట జరిగింది కాని డ్రెయిన్ నిర్మాణం పూర్తికాబడలేదు. సదరు నున్న రోడ్డులో చాలా పాఠశాల లు ఉన్నందున సదరు గుణదల నున్న రోడ్ అవుట్ ఫాల్ డ్రెయిన్ ను రైల్వే ట్రాక్ వద్ద నుంచి డాన్ బాస్కో స్కూల్ వరకు RCC డ్రెయిన్ గా నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం గుణదల నున్న రోడ్ అవుట్ ఫాల్ డ్రెయిన్ ను రైల్వే ట్రాక్ వద్ద నుంచి డాన్ బాస్కో స్కూల్ వరకు RCC డ్రెయిన్ గా నిర్మించుట కొరకు రూ.197.85 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of RCC Drain (L&T drain Gap) to west side of Karmilnagar-Nunna road From Gunadala Railway track to Don Bosco School in 1st Division Works-II. | 197.85 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-104009/2025)

212/636- విజయవాడ సెంట్రల్ నోయోజక వర్గం 63వ డివిజన్ రాజీవ్ నగర్ నందు గల RGMC హై స్కూల్ వద్ద నున్న గవర్నమెంట్ ఖాళీ స్థలం నందు కమ్యూనిటీ హాలు నిర్మాణం SDF గ్రాంట్ నందు మంజూరు అయి బేస్మెంట్ వరకు పూర్తి అయిన తదుపరి SDF గ్రాంట్ నందు నిధుల కొరత వలన మధ్యలోనే ఆగిపోయినది. రాజీవ్ నగర్ పరిసర ప్రాంతాలలో వేరే ఎటువంటి కళ్యాణమండపాలు / కమ్యూనిటీ హాల్స్ లేనందున ప్రజలు సదరు కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేయవలసినదిగా కోరుతున్నారు. సదరు కమ్యూనిటీ హాలు నిర్మాణం సంపూర్తిగా వదిలేసినందువలన దానిని అసాంఘిక పనులకు వాడుతూ ఆక్రమించుకొను చర్యలు జరుగుచున్నందు వలన సదరు కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేయవలసి ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.99.30 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Incomplete Community Hall in Rajiv nagar in 63rd division from Basement level. | 99.30 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-103948/2025)

213/637- విజయవాడ నగరపాలక సంస్థ 28వ డివిజన్ భానునగర్ ప్రాంతంలో గల BRTS రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ కచ్చా డ్రెయిన్ అయి రైల్వే ట్రాక్ పక్కన ప్రవహించుట వలన ట్రెయిన్ ప్రయాణించిన ప్రతిసారి మట్టితో డ్రెయిన్ పూడుకుపోవడం వలన నీటి ప్రవాహం నిలిచిపోయి భానునగర్ మరియు రైల్వే కాలనీ ప్రాంతాలు చిన్న వర్షానికి నీట మునిగిపోవడం వలన ప్రతి వర్షాకాలంలో ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేయవలసి వస్తున్నది. కావున సదరు BRTS కచ్చా అవుట్ ఫాల్ డ్రెయిన్ ను RCC డ్రెయిన్ గా నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం BRTS కచ్చా అవుట్ ఫాల్ డ్రెయిన్ ను RCC డ్రెయిన్ గా నిర్మించుట కొరకు రూ.65.85 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Conversion of Katcha drain as RCC drain for the existing BRTS outfall drain from Bhanunagar to Ryvas Canal along Railway track in 28th Division in Works Division-II. | 65.85 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-104011/2025)

214/638- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల ప్రాంతంలో గల VMC ఎంప్లాయిస్ కాలనీ లేఔట్ ను అభివృద్ధి చేయుటకు కనీస మౌళిక సదుపాయాలలో భాగంగా రబ్బిష్ రోడ్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు VMC ఎంప్లాయిస్ కాలనీ లేఔట్ కు రబ్బిష్ రోడ్లు (రోడ్డు నెం. 16 నుంచి రోడ్డు నెం.27 వరకు మరియు రోడ్డు నెం.30) ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.193.63 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Formation of Rubbish Roads in VMC Employes Lay out from Road no 16 to 27 and Road no 30 in Gunadala, 1st Division in Works Division-II. | 193.63 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-104287/2025)

215/639- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల ప్రాంతంలో గల VMC ఎంప్లాయిస్ కాలనీ లేఔట్ ను అభివృద్ధి చేయుటకు కనీస మౌళిక సదుపాయాలలో భాగంగా రబ్బిష్ రోడ్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు VMC ఎంప్లాయిస్ కాలనీ లేఔట్ కు రబ్బిష్ రోడ్లు (రోడ్డు నెం. 1 నుంచి రోడ్డు నెం.15 వరకు) ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.198.14 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Formation of Rubbish Roads in VMC Employes Layout from Road no 1 to 15 in Gunadala, 1st Division in Works Division-II. | 198.14 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-104286/2025)

216/640- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 62వ డివిజన్ నందు ప్రకాష్ నగర్ నందు ఉన్న నున్న – నూజివీడు రోడ్డుకు వెళ్ళు మెయిన్ రోడ్డు వర్షాలకు మరియు ఇటీవల వచ్చిన వరదలకు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజలు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు.
సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.88.77 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Widening and Renewal of BT Road with hot mix process and providing End to End pavers to Prakash nagar main road, 62nd division. | 88.77 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-104367/2025)

217/641- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట నందు గల పద్మావతి ఎన్క్లేవ్ వద్ద నున్న గవర్నమెంట్ ఖాళీ స్థలము నందు కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయమని, న్యూ రాజరాజేశ్వరీ పేట పరిసర ప్రాంతాలలో వేరే ఎటువంటి కళ్యాణమండపాలు / కమ్యూనిటీ హాలు లేనందువలన అక్కడ ప్రజలు సదరు కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయవలసినదిగా కోరుతున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.131.11 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Multi purpose – Community hall beside Padmavathi enclave in New RR peta in 57th division. | 131.11 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-104387/2025)

218/642- విజయవాడ నగర పాలక సంస్థ నందు FSSAI వారు తెలిపిన Standard Operating Procedure on Modernization of Food streets నిబంధనలకు లోబడి సర్కిల్-3 ప్రభుత్వ సాధారణ (New GGH) వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు కమీషనర్, నగరపాలక సంస్థ వారు తెలిపియున్నారు.

FSSAI వారు తెలిపిన Standard Operating Procedure on Modernization of Food streets నిబంధనలకు లోబడి ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of Food Street at New GGH of Circle-III Area in VMC. | 195.00 |

పైన తెలిపిన రూ.195.00 లక్షల అంచనా విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయవలసి యున్నది.

ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (New GGH) వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.195.00 లక్షలకు పరిపాలన ఆమోదము కొరకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E3-PD-III (Parks) – 104919/2025)

219/643- విజయవాడ నగరపాలక సంస్థ డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్, 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్స్, సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 73 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s ఎల్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించుట జరుగుచున్నది.

సదరు మంచి నీటి సరఫరాలో వాటరు SCADA సిస్టం విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010 సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా M/s ఎల్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే ప్రస్తుతం నిర్వహించబడుచున్న హెడ్ వాటర్ వర్క్స్ నందుగల ఐదు ప్లాంట్స్ (పాత 5 యం.జి.డి., కొత్త 5 యం.జి.డి., 8 యం.జి.డి., 11 యం.జి.డి. మరియు 16 యం.జి.డి.) మరియు 10 యం.జి.డి. ప్లాంటు రామలింగేశ్వర నగర్ మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 లో గల 73 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్స్ దగ్గర మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీరు వృధాను నివారించుటకు వీలుకలుగుచున్నది. విపత్తు సమయములో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. ప్రస్తుతం ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ నందుగల ప్లాంట్స్, రిజర్వాయర్లు మరియు డైరెక్ట్ సప్లై నందు ఏర్పాటు చేసిన IOT, లెవెల్ మీటర్లు, అల్ట్రా సోనిక్ ఫ్లో మీటర్లు మరియు ఎలెక్ట్రోమాగ్నెటిక్ ఫ్లో మీటర్లు 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగినది. సదరు ఈ సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 ప్రాంతాలలో గల కొన్ని రిజర్వాయర్లు మరియు డైరెక్ట్ సప్లై లైన్లు నందు ఏర్పాటు చేసిన IOT, లెవెల్ మీటర్లు, అల్ట్రా సోనిక్ ఫ్లో మీటర్లు మరియు ఎలెక్ట్రోమాగ్నెటిక్ ఫ్లో మీటర్లు, ఛార్జర్లు, బ్యాటరీలు పాతవి అవ్వడం వలన మరియు వరద ప్రభావిత వలన నష్టం వాటిల్లింది. కావున సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 రిజర్వాయర్లకు సంబందించిన మంచి నీటి సరఫరాను పర్యవేక్షించుటకు మరియు మంచి నీటి వృధాను నివారించుటకు పైన పేర్కొన్న పరికరాలను మార్చుట అవసరమగుచున్నది. సదరు IOT, లెవెల్ మీటర్లు, అల్ట్రా సోనిక్ ఫ్లో మీటర్లు మరియు ఎలెక్ట్రోమాగ్నెటిక్ ఫ్లో మీటర్లు, ఛార్జర్లు, బ్యాటరీలు పరికరాలను రీప్లేస్‌మెంట్, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్ & కమీషన్ ఆన్‌లైన్ పర్యవేక్షించడం కోసం రిజర్వాయర్లు సాధారణ స్థితిలో ఉంచటం నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.1,86,96,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2024-2025 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైంది.
(ఆర్.సి.ఇ6-104648/2025)

220/644- విజయవాడ నగర పాలక సంస్థ నందు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ మొదలైన వివిధ విభాగములు నగర పాలక సంస్థ దైనందిన కార్యక్రమములలో కీలక పాత్ర పోషించుట జరుగుచున్నది. ఈ విభాగములలో, ఇంజనీరింగ్ విభాగం ప్రజలకు అన్ని సౌకర్యాలను అందించుటలో కీలక పాత్ర పోషించుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందలి ఇంజనీరింగ్ విభాగంలో భాగమైన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం, ప్రజల జీవన ప్రమాణములను మెరుగుపరచుటకు ఈ క్రింది సేవలను అందిచుట జరుగుచున్నది.

I. 62 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 64 వార్డులలో విస్తరించి వున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 40,000 వీధి దీపాల నిర్వహణ సేవలు, CPDCL అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ లైన్ల పొడిగింపు మరియు విస్తరించిన ప్రాంతాలలో కొత్త స్తంభాలు వేయుట.

II. విజయవాడ నగరంలోని నాలుగు ప్రదేశాలలో విస్తరించిన మొత్తం 130MLD సామర్థ్యం తో, 7 మురుగునీటి శుద్ధి ప్లాంట్ల వద్ద ఉన్న అన్ని ఎలక్ట్రోమెకానికల్ పరికరాల నిర్వహణను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో జరుగుచున్నది. ఈ 7 మురుగునీటి శుద్ధి ప్లాంట్ల 130MLD సామర్థ్యం కొద్ది నెలల్లో 10 ప్లాంట్లకు విస్తరించి 180MLD సామర్థ్యం నకు పెరుగుట జరుగును.

III. 40 డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లలో పంపింగ్ మెషినరీ ఆపరేషన్ మరియు నిర్వహణ.

IV. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో నీటి సరఫరా పంపింగ్ కొరకు 15నెంబర్ల బూస్టర్ పంప్ హౌస్‌ల ఆపరేషన్ మరియు నిర్వహణ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టుట జరుగుచున్నది.

V. ముఖ్యంగా, డాక్టర్ కె.ఎల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు 45MGD సామర్థ్యంతో 5 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్వహణ జరుగుచున్నది. ఈ ప్లాంట్ల రెగ్యులర్ ఆపరేషన్ మరియు నిర్వహణను ప్రత్యేకంగా ఒక అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) ద్వారా చేపట్టుట జరుగుచున్నది.

VI. హెడ్ వాటర్ వర్క్స్ నుండి దూరంగా గుణదల వద్ద 46MLD సామర్థ్యం గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుచున్నది.

VII. ఇంకా, ఎలక్ట్రికల్ శ్మశానవాటికలు, వివిధ పార్కులలో లైటింగ్, VMC కార్యాలయాలు మొదలైన ఇతర ఎలక్ట్రికల్ సంబంధిత మౌలిక సదుపాయాలను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్వహించుట జరుగుచున్నది.

VIII. కొత్త CC కెమెరాలను ఏర్పాటు చేయుట మరియు ఇప్పటికే ఉన్న 280 CC కెమెరాల నిర్వహణ కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలోకి వచ్చును.

పైన పేర్కొన్న ఆపరేషన్ మరియు నిర్వహణ, కొత్త విద్యుత్ మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులను ఈ క్రింది ఎలక్ట్రికల్ ఇంజనీర్లు వారి ఉప సిబ్బందితో నిర్వహించుట జరుగుచున్నది.

1. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) - 1 నెం.
2. అసిస్టెంట్ ఇంజనీర్లు (ఎలక్ట్రికల్) - 4 నెం.లు.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, అధిక పని భారాన్ని 1 నెం. డిఇఇ & 4 నెం. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎ.ఇ.ల ద్వారా చేపట్టుట జరుగుచున్నదని తెలియ జేయడమైనది.

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో మంజూరు చేయబడిన పోస్టుల ప్రకారం, సివిల్ మరియు ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఖ్య ఈ క్రింది విధముగా నున్నది.

| S.No. | Description | No. of Posts as per the sanction | Filled | Vacant |
|---|---|---|---|---|
| 1 | Deputy Executive Engineers (Civil) | 16 | 15 | 1 |
| 2 | Deputy Executive Engineers (Electrical) | 1 | 1 | - |

పైన పేర్కొన్న పరిస్థితులలో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (సివిల్) కేటగిరీలో ఖాళీగా ఉన్న పోస్టును డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) గా ఉపయోగించుకొనుటకు ప్రతిపాదించబడినది. దీని వలన ఇద్దరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల మధ్య పనిభారాన్ని పంపిణీ చేసి, నిర్వహణ పనులను నిశితంగా పర్యవేక్షించడానికి మరియు మూలధన పనులను చేపట్టుటకు సులభ తరముగా వుండును.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ నందలి ఖాళీగా వున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పదవిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) గా మార్చుటకు కావలసిన అనుమతి కొరకు తయారు చేసిన ప్రియాంబుల్ పరిశీలనకు మరియు ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E3 – 103864/2025)

221/645- విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలో పలు సంస్థలు ఏర్పాటు చేసిన అడ్వర్ టైజ్ మెంట్ హోర్డింగులు / బోర్డుల యొక్క ప్రకటనల పన్నును 2002-2003 సంవత్సరము వరకు నగరపాలకసంస్థ చట్టము, సెక్షన్ 197,420,421 మరియు 622 లోని ప్రొవిజన్స్ ను అనుసరించి వసూలు చేయుట జరిగినది. సదరు ప్రకటనలపన్నును 2002-03 సంవత్సరము నుండి 2017-18 వరకు ప్రైవేట్ ఏజెన్సీలవారు వసూలు చేయుట జరిగినది. అయితే 2018వ సంవత్సరం నందు గౌరవనీయ హై కోర్టు వారు WP No. 41898/2018 dt. 20-11-2018 నందు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా పన్ను వసూలు చేయరాదని ఆదేశాలు జారీ చేసియున్నారు.

తదుపరి 2016వ సంవత్సరమునందు భారత ప్రభుత్వము వారిచే ప్రవేశపెట్టబడిన GST విధానమునందు మునిసిపల్ చట్టము-1955 లోని సెక్షన్ 197 (1) (i) (f) లో ఉన్న ప్రకటనల పన్ను అను పదమును తొలిగించిన కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు జారీచేసిన చట్టము నెం.9/2020 నందు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం-1955 నందు సెక్షన్ 420 మరియు 421లలోని "ప్రకటన" అను పదమును "డిస్ ప్లే డివైజ్" గా సవరణ చేసియున్నారు.

తదుపరి మున్సిపల్ కార్పోరేషన్ చట్టం-1955 నందలి సెక్షన్ 420, 421 మరియు 622 లకు లోబడి బహిరంగ ప్రదేశములనందు వాణిజ్య సంబందిత ప్రకటనలు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారిచే నిర్ధారించిన రేట్లు, షరతులులకులోబడి అనుమతి ఇవ్వవలసి యున్నందున 3 పర్యాయములు కౌన్సిల్ వారు ఈ క్రింది విధముగా తీర్మానములు చేసియున్నారు.

1. కౌన్సిల్ వారి తీర్మానము నెం.48, తేది.30-10-2019 ద్వారా అనధికారికముగా ఏర్పాటు చేసిన బోర్డుల విషయమై పెనాల్టీగా రూ.5,000/-లు వసూలు చేయుటకు మరియు బోర్డు సైజును బట్టి అడ్వర్ టైజ్ మెంట్ పన్నును 2010-2011 సంవత్సరములో నోటిఫై చేసిన ప్రకారము 2018-19 సంవత్సరము నుండి వసూలు చేయుటకుగాను ఆమోదించినారు.

2. కౌన్సిల్ వారి తీర్మానము నెం.64, తేది.30-10-2019 ద్వారా మునిసిపల్ చట్టము-1955లోని సెక్షన్ 197, 198 మరియు 420ల ననుసరించి నగరపాలకసంస్థ పరిధిలోని రోడ్ల ప్రక్కన ప్రదర్శించే అడ్వర్ టైజ్ మెంట్ల బోర్డులు/హోర్డింగులు/ ఆర్చ్లు/ ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ప్రదర్శించినందుకు గాను ఈదిగువ రేట్లను 2018-19 ఆర్థికసంవత్సరము నుండి సదరు అడ్వర్టైజ్మెంట్ ఏజెంట్ల నుండి అద్దె రూపములో వసూలు చేయుటకు ఆమోదించడమైనది.

3. కౌన్సిల్ వారి తీర్మానము నెం.134, తేది.12-02-2020 ద్వారా నగరమునందు వివిధ ప్రాంతములనందు ఏర్పాటు చేయపడిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు కూలిపోయి ప్రాణ నష్టం జరిగిన సంఘటనల దృష్ట్యా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అనధికారముగా ఉన్న అడ్వర్ టైజ్ మెంట్ బోర్డులను నియంత్రించుటకు, తగుచర్యలు తీసుకొనుటకు గాను జరిమానా మరియు ఆక్రమణ రుసుముగా అనధికార హోర్డింగ్ బోర్డులకు సంబంధించి 2.5 చ.మీ. లోపు గల ప్రతి హోర్డింగు/బోర్డుకు రూ.8,000/-లు చొప్పున ప్రతి అదనపు 2.5 చ.మీ. బోర్డు విస్తీర్ణము గల బోర్డుకు రూ.8,000/- చొప్పున పెంచుతూ మరియు లైటింగ్ ఉన్న బోర్డు మరియు హోర్డింగ్ లకు 100/- అదనపు రుసుము విధిస్తూ రూ.2,00,000/- వరకు జరిమానా మరియు ఆక్రమణ పన్ను క్రింద వసూలు చేయుటకు గాను ఆమోదించడమైనది.

పైన తెలిపిన మూడు తీర్మానముల వలన "డిస్ ప్లే డివైజ్" ఫీజు వసూలు చేయు విషయమునందు కొంత ఇబ్బందికరముగా ఉండి యున్నందున, దీనిపై సుమారు 8 అడ్వర్ టైజ్ మెంట్ ఏజన్సీలు వారు, WP No. 22248/2020, WP No. 25469/2021, WP No. 26506/2021, WP No. 3131/2022, WP No. 29635/2023, ద్వారా గౌరవనీయ హై కోర్టును ఆశ్రయించి "డిస్ ప్లే డివైజ్" ఫీజును చెల్లించుట నిలుపుదల చేసినారు మరియు దీనివలన మిగిలిన అడ్వర్ టైజ్ మెంట్ ఏజన్సీలు నుండి "డిస్ ప్లే డివైజ్" ఫీజు వసూలు చేయుట కొంత ఇబ్బందికరముగా ఉన్నది.

పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకొని, డిస్ ప్లే డివైజ్ ల ఏర్పాటు చేయటకు గాను అనుమతి ఫీజును సమర్థవంతంగా వసూలు చేయుటకు క్రింది ప్రతిపాదనలు కౌన్సిల్ ముందుంచడమైనది.

ప్రైవేటు యాజమాన్యపు స్థలములలో, భవనముల పైన, వాహనాలపైన మరియు ఇతరత్రా వాణిజ్య సంబందిత ప్రకటనలును బహిరంగ ప్రదేశములనందు ఏర్పాటు చేసిన యెడల ఈ క్రింది తెలిపిన రేట్లు అనుమతి ఫీజు రూపంలో దరఖాస్తు సమర్పించినప్పుడు గాని, రెన్యువల్ దరఖాస్తు సమర్పించినప్పుడు గాని, అనుమతి ఇచ్చినప్పుడు గాని వసూలు చేయు ప్రాతిపదికన ఆమోదము కొరకు ఉంచడమైనది. ఈ అనుమతి ఫీజులు ఇప్పటికే ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బోర్డులకు వర్తించుటకు గాను

| వరుస సంఖ్య | బోర్డుల స్వభావం | యూనిట్ | "ఎ" తరగతి రోడ్లు | "బి" తరగతి రోడ్లు | "సి" తరగతి రోడ్లు |
|---|---|---|---|---|---|
| 1 | హోర్డింగ్‌లు, బస్ షెల్టర్‌లు, పోల్ బోర్డులు, పోల్ యాడ్‌లు, డైరెక్షన్ బోర్డులు, ఇతర స్తంభాలపై డిస్‌ప్లే డివైస్ బోర్డులు, బోర్డులు, ప్రజశ్రేయస్సు సంబంధించిన బోర్డులకు (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 2482.00 | 2234.00 | 1985.00 |
| 2 | గ్లౌ సైన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 2187.00 | 1896.00 | 1748.00 |
| 3 | నియాన్ సైన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 4374.00 | 3788.00 | 3497.00 |
| 4 | రొటేటింగ్ విజన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 19471.00 | 16689.00 | 15172.00 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | ఎలక్ట్రానిక్ మీడియా డిస్‌ప్లే బోర్డులు (సంవత్సరానికి) చదరపు మీటరుకు | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 32072.00 | 32072.00 | 32072.00 |
| 6 | ఆర్చ్ (సంవత్సరానికి) | ప్రతి ఒక్కంటికి | 297733.00 | 248111.00 | 225556.00 |
| 7 | తాత్కాలిక ఆర్చ్ (నెలకి) | ప్రతి ఒక్కంటికి | 74434.00 | 59545.00 | 49622.00 |
| 8 | ట్రాఫిక్ గొడుగులు (వారానికి) | ప్రతి ఒక్కంటికి | 600.00 | 500.00 | 400.00 |
| 9 | రోడ్ షోలు (రోజుకి) | ప్రతి ఒక్కంటికి | 3000.00 | 2400.00 | 1800.00 |
| 10 | మొబైల్ మీడియా బోర్డులు (వారానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 1823.00 | 1580.00 | 1470.00 |
| 11 | ఇన్ఫ్లేటెడ్ వస్తువులు (బెలూన్స్ మొదలయినవి) (నెలకి) | ప్రతి ఒక్కంటికి | 24810 | 24810 | 24810 |

1. అదే విధముగా పైన తెలిపిన డిస్ ప్లే డివైజ్ బోర్డులు లైటింగ్లతో ఏర్పాటు చేసిన యెడల పైన తెలిపిన రుసుమునకు అదనంగా 100% రుసుము వసూలు చేయుటకుగాను (గ్లో సైన్స్, నియాన్ సైన్స్, ఎలక్ట్రానిక్ మీడియా మినహా)
2. పబ్లిక్ సంబంధిత స్థలములలో అనగా అభ్యంతరములేని రోడ్డు మార్జిన్లలో, ప్రభుత్వ స్థలములలో, ప్రభుత్వ కార్యాలయములలో, వాహనాలపైన మరియు ఇతరత్రా., బహిరంగ ప్రదేశములనందు వాణిజ్య సంబందిత ప్రకటనలు ఏర్పాటు చేసిన యెడల పైన తెలిపిన రుసుమునకు అదనంగా 25% రుసుము వసూలు చేయుటకు గాను (ట్రాఫిక్ గొడుగులు, రోడ్ షోలు మినహా)

3. అర్జీదారు క్రొత్తగా/రెన్యువల్ దరఖాస్తు చేయునప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1,000/-లు చొప్పున మరియు 10 బోర్డులకు మించి ఉన్నయెడల బోర్డు ఒక్కంటికి అదనముగా రూ.100/- చొప్పున ఏకమొత్తముగా వెంటనే చెల్లించుటకు గాను

4. ఏజెన్సీలు/వ్యాపారసంస్థలు ప్రతి ఆర్థిక సంవత్సరము రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరిగా చేయించుకొనవలసినదిగానూ, అట్లు రెన్యువల్ చేయించుకొనని యెడల అట్టి బోర్డులను అనధికార బోర్డులుగా పరిగణించబడుటకు గాను

5. అభ్యంతరములేని స్థలముల నందు అనుమతి లేకుండా ఏర్పాటు చేసినటువంటి డిస్ ప్లే డివైజ్ బోర్డులను అనధికార బోర్డులుగా గుర్తించి పైన పేర్కొన్న రేట్లతో 200% రుసుమును పెనాల్టీగా విధిస్తూ నోటీసు జారీ చేయుటకు మరియు నోటీసు జారీ చేసిన తేదీ మొదలు 15 రోజులు లోపు అపరాధ రుసుము చెల్లించని యెడల అట్టి బోర్డులను తొలగించి స్వాధీనపరచుటకుగాను

6. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిచే జారీచేయబడిన Roc.No.21030/462/2024/P, తేదీ.09/08/2024 మెమో ప్రకారము సెంట్రల్ మీడియాన్స్ మరియు ముఖ్య ప్రదేశములనందు ప్లేక్సీలను, బేనర్లను పూర్తిగా నిషేదించడమైనది.

7. నగరములో ఉన్న రోడ్లను ఎ, బి మరియు సి తరగతులుగా విభజించి క్రింది తెలిపిన విధముగా పేర్కొనడమైనది.

**"ఎ" తరగతి రోడ్లు :**

| వరుస సంఖ్య | రోడ్డుపేరు |
|---|---|
| 1 | మహాత్మాగాంధీ రోడ్డు (పోలీస్ కంట్రోల్ రూమ్ – ఆటోనగర్ బస్ స్టాండ్) |
| 2 | ఏలూరు రోడ్డు (పాత బస్ స్టాండ్ – రామవరప్పాడు రింగ్ ) |
| 3 | బి. ఆర్. టి. యస్. రోడ్డు (మీసాల రాజారావు బ్రిడ్జ్ – ఏలూరు రోడ్డు ) |

| | |
|---|---|
| 4 | బైపాస్ రోడ్డు ( అంబేద్కర్ రోడ్డు – గొల్లపూడి Y జంక్షన్) |
| 5 | నున్న రోడ్డు ( బుడమేరు వంతెన – కుందా వారి కండ్రిక) |
| 6 | నేషనల్ హైవే (భవానిపురం – రామవరప్పాడురింగ్) |
| 7 | కెనాల్ రోడ్డు ( బ్రాహ్మణ వీధి – పండిట్ నెహ్రూ బస్ స్టేషన్) |

**<u>"బి" తరగతి రోడ్లు :</u>**

| వరుస సంఖ్య | రోడ్డు పేరు |
|---|---|
| 1 | యనమలకుదురు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 2 | డొంక రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 3 | కృష్ణవేణి స్కూల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 4 | నిర్మల కాన్వెంట్ రోడ్డు ( నేషనల్ హైవే - మహాత్మా గాంధీ రోడ్డు) |
| 5 | పంటకాలువ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు ) |
| 6 | హై స్కూల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – గురునానక్ కాలనీ రోడ్డు) |
| 7 | ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – మహానాడు రోడ్డు ) |
| 8 | గురునానక్ రోడ్డు (నేషనల్ హైవే - ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు) |
| 9 | ఫన్ టైమ్ క్లబ్ రోడ్డు (గురునానక్ రోడ్డు - పంటకాలువ రోడ్డు) |
| 10 | మహానాడు రోడ్డు (నేషనల్ హైవే - ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు) |
| 11 | భారతి నగర్ మెయిన్ రోడ్డు (నేషనల్ హైవే – హెచ్. టి.లైన్ రోడ్డు ) |
| 12 | డి.వి.మ్యానర్ రోడ్డు /టిక్కిల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు– ఎ.యస్.రామారావు రోడ్డు ) |
| 13 | వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు / పి.వి.పి రోడ్డు (ఎ.యస్.రామారావు రోడ్డు – బందరు కాలువ) |
| 14 | వెటర్నిటీ హాస్పిటల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ) |
| 15 | పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు (టిక్కిల్ రోడ్డు - నేషనల్ హైవే) |
| 16 | 5 నెంబర్ బస్ రూట్/ఎ.యస్.రామారావు రోడ్డు (వేముల శ్యామలాదేవి రోడ్డు – ఐ.టి.ఐ రోడ్డు) |
| 17 | ఐ.టి.ఐ రోడ్డు (ఎ.యస్.రామారావు రోడ్డు - నేషనల్ హైవే) |
| 18 | లయోలా కాలేజ్ రోడ్డు (నేషనల్ హైవే – క్రీస్తురాజపురం రోడ్డు ) |
| 19 | క్రీస్తురాజపురం రోడ్డు (ఐ.టి.ఐ రోడ్డు - ఏలూరు రోడ్డు) |
| 20 | ఎన్.టి.ఆర్ దంత వైద్యశాల దక్షిణవైపు రోడ్డు (క్రీస్తురాజపురం రోడ్డు - నేషనల్ హైవే) |
| 21 | వాటర్ టాంక్ రోడ్డు/ విశాలాంధ్ర రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు –ఏలూరు రోడ్డు) |
| 22 | వేముల శ్యామలాదేవి రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 23 | డోర్నకల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 24 | శైలజ హాస్పిటల్ రోడ్డు (విశాలాంధ్ర రోడ్డు - ఎ.యస్.రామారావు రోడ్డు) |
| 25 | నక్కలు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 26 | బీసెంట్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు –రైవస్ కాలువ ) |
